జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 60 | విశాఖపట్నం | ఆదివారం 14 నవంబరు 2021 | 8 పేజీలు | వెల : 5.00


# దూరం పెరుగుతున్న పోలవరం?



ఏలూరు, నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: పోలవరం జాతీయ ప్రాజెక్ట్. కచ్చితంగా కట్టాల్సిన బాధ్యత కేంద్ర పెద్దలకు ఉంది. అలాగే విభజన హామీలను తుచ తప్పకుండా అమలు చేయాలి. అసలు పార్లమెంట్ అత్యున్నత వేదిక. అక్కడ చట్టాలు చేసేవారు తావే వాటిని గౌరవించకపోతే ఎంతటి నగుబాటో కాషాయం పార్టీ పెద్దలకు ఇప్పటికీ అర్థం కావడంలేదు. ఏదైనా తమకు అనుకూలంగా చేసుకోవడమే బీజేపీ నేతలకు అలవాటు అయిన వేళ ఏపీకి నోటి మాటగా గత ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చిన హామీని ప్రత్యేక హోదాను తొక్కిపడేయడంలో ఆశ్చర్యం కూడా ఏమీలేదు. పోలవరం ప్రాజెక్ట్ విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ సోము వీర్రాజు పెద్ద గొంతుక వేసుకుని మరీ తాపీగా ఇపుడు నిజాలు చెబుతున్నారు. అవును మరి ఆయన ఇపుడే నిద్ర లేచినట్లుగా మాట్లాడుతున్నారు. ఏపీలో ఆరున్నరేళ్ళుగా రెండు ప్రభుత్వాలు పాలిస్తున్నాయి. కేంద్రంలో అయితే ఒకే ప్రభుత్వం ఉంది. పైగా చంద్రబాబుని పదేళ్ల తరువాత మద్దతు ఇచ్చి మరీ ముద్దుగా సీఎం కుర్చీలో కూర్చోబెట్టిన మోడీ అక్కడ ప్రధాని. ఆయనే స్వయంగా ఏపీకి వచ్చి పోలవరాన్ని ఏటీఎం గా బాబు వాడుకుంటున్నారు అని ఘాటుగానే ఆరోపించారు. మరి అంతటి ప్రధాని కూడా ఎందుకు తన చేతిలోని సీబీఐని అదేశించి విచారణ జరిపించలేకపోయారన్నదే ఇక్కడ ప్రశ్న. పోలవరానికి నిధులు తగ్గించేసిన విషయంలో బీజేపీ కచ్చితంగా డిఫెన్స్ లో పడింది. ఇది వాస్తవం. ఏపీలో జనాల మనోభావాలతో ముడిపడిన ఈ ప్రాజెక్ట్ అడుగు ముందుకు కదలకపోయినా బీజేపీనే ఏపీ జనాలు ఆడిపోసుకుంటారు. ఎందుకంటే ఇది జాతీయ ప్రాజెక్ట్ కాబట్టి. జగన్ చంద్రబాబు పేరు చెప్పి జనాలను రెచ్చగొట్టినా వారు అసలు శాంతించరు అని కూడా బీజేపీ పెద్దలకు తెలుసు. అయినా సరే ఇక చేసేది లేక అవినీతి ఆ యుధాన్ని నమ్ముకున్నారు. దానికి కారణం **(మిగతా 2లో..)**

# జగన్‌కు ప్రత్యేక ఆహ్వానం..

## గతంలో చంద్రబాబు, లోకేష్ సైతం!
## జనవరిలో దావోస్‌లో సదస్సు
## సీఎం జగన్‌కు ప్రత్యేక ఆహ్వానం
## ఏపీ ప్రభుత్వానికి అభినందనలు



అమరావతి, నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఆహ్వానం పంపింది. 2022లో జనవరిలో దావోస్‌లో నిర్వహించే సదస్సులో పాల్గొనాలని కోరారు. డబ్ల్యూఈఎఫ్ ప్రతినిధి బోర్జ్ బ్రెండె మంత్రి గౌతమ్ రెడ్డిని కలిశారు. జనవరి 17-21 మధ్య ఈ సదస్సు జరగనుంది. ఈ సారి 'వర్కింగ్ టుగెదర్, రీస్టోరింగ్ ట్రస్ట్' నేపథ్యంలో సమావేశం జరగనున్నట్లు బోర్జ్ తెలిపారు. ఏపీ ఆర్థికవృద్ధికి సీఎం తీసుకుంటున్న చర్యలు, పారిశ్రామిక విధానాన్ని మంత్రి గౌతం రెడ్డి వివరించారు. కోవిడ్-19 నియంత్రణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను బోర్గ్ బ్రెండె ప్రశంసించారు. పారిశ్రామిక విధానం, ఆర్థికాభివృద్ధి, అభివృద్ధి వికేంద్రీకరణ తదితర విషయాలపై ఏపీ ప్రభుత్వాన్ని అభినందించారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి జగన్ దావోస్ వెళతారా లేదా అన్నది చూడాలి. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులు గతంలో కూడా జరిగాయి. ఏపీ ప్రభుత్వం నుంచి ప్రతినిధులు అక్కడికి వెళ్లారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేష్‌లు ఈ సదస్సుకు హాజరయ్యారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇచ్చిన జ్ఞాపికకు ...

# ప్రధాని మోదీ ఫిదా..



న్యూఢిల్లీ,నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంత బిజీగా ఉన్నప్పటికీ.. కొన్ని ప్రత్యేకమైన మధురానుభూతులను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటుంటారు. ఈ సందర్భంగా ఎన్నో ప్రత్యేక విషయాలను నెటిజన్లతో పంచుకొని.. నూతన ఉత్సహాన్ని నింపుతుంటారు. ఇటీవల (నవంబర్ 8న) రాష్ట్రపతి భవన్‌లో ఈ ఏడాది పద్మ అవార్డుల ప్రదానోత్సవం జరిగిన సంగతి తెలిసిందే. పలు రాష్ట్రాల నుంచి పద్మ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖ వ్యక్తులు అవార్డులను రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నుంచి అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ కూడా హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. అయితే.. పద్మ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత బీరేన్ కుమార్ బసక్ అందించిన జ్ఞాపికను.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. బెంగాల్ కు చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, నేత కళాకారుడు బీరేన్ కుమార్ అందించిన జ్ఞాపికను ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసి.. ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన నేత కళాకారుడు బీరేన్ కుమార్ బసక్ తనకు ఓ ప్రత్యేకమైన బహుమతిని అందించారని.. దానిని తాను ఎంతగానో ఆదరిస్తున్నట్లు తెలిపారు. పద్మ పురస్కారాల ప్రదానోత్సవంలో భాగంగా బీరేన్ కుమార్ బసక్.. ప్రధాని మోదీకి ఈ ప్రత్యేకమైన కండువను అందజేశారు. ఆ వస్త్రంపై ప్రధాని మోదీ ప్రజలను ఉద్దేశించి మాట్లాతున్నట్లు.. బీరేన్ కుమార్ డిజైన్ చేశారు. **(మిగతా 2లో..)**

# భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ.. 26 మంది మృతి



ముంబై,నవంబరు 13, ప్రజాపాలన ప్రతినిధి: మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ధనోరా తాలూకా గ్యారబట్టి అటవీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య శనివారం ఎదురు కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఎదురు కాల్పుల్లో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయలైనట్లు గడ్చిరోలి ఎస్పీ అంకిత్ గోయల్ పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. సంఘటనా ప్రాంతంలో కూంబింగ్ ఇంకా కొనసాగుతోంది. ఈ కాల్పులతో సరిహద్దులో భద్రత సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. మరోవైపు మావోయిస్ట్ పార్టీ కీలక నేత కేంద్ర కమిటీ స్టాఫ్ కమిటీ సభ్యుడు రవి మృతి చెందినట్లు మావోయిస్ట్ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. బాణం బాంబు ను తయారు చేసి పరిక్షించే క్రమంలో ప్రమాదం జరిగి రవి మృతి చెందినట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. జూన్ 26 2020లో రవి అంత్యక్రియలను మావోయిస్టు పార్టీ నిర్వహించింది. అయితే చనిపోయిన ఏడాదిన్నర తర్వాత అతని మరణాన్ని ధృవికరించడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో పార్టీకి సంబందించిన నేతలు చనిపోయిన సందర్భంలో ఇంత ఆలస్యంగా ప్రకటించిన సందర్భాలు లేవని మాజీ మావోయిస్ట నేతలు అంటున్నారు.

# వచ్చే వారం ఈ నాలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



చెన్నై,నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: రోజులు గడుస్తున్న కొద్దీ తమిళనాడులో వర్షాల బీభత్సం పెరుగుతూనే ఉంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాలు కుండపోత వర్షాలతో అల్లాడిపోతున్నాయి. అనేక ఊర్లు, పట్టణాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. చెన్నై నగరాన్ని కూడా ఇంకా వరద ముప్పు వీడలేదు. చెన్నై వాతావరణ శాఖ అందించిన సమాచారం ప్రకారం.. రాష్ట్రంలోని కన్యాకుమారి, వెల్లూరు, రాణిపేట్, తిరుపతత్తూరు, ధర్మపురి, తిరువణ్ణామలై, కళ్లకురిచ్చి, నామక్కల్, కరూర్, దిండిగల్, సేలం, నీలగిరి, కోయంబత్తూర్, తేని, పెరంబలూర్, తిరుచిరాపల్లి , మధురై, విరుదునగర్, తెంకాసిలో శనివారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది.

**కేరళకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ**

భారత వాతావరణ శాఖ కేరళలో ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా కొండచరియలు విరిగిపడే ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో అత్యవసర సహాయ శిబిరాలను ఏర్పాటు చేస్తామని కేరళ సీఎం పినరయి విజయన్ ఫేస్‌బుక్‌లో ప్రకటించారు.

**వచ్చే వారం కొనసాగనున్న వర్షాలు**

మరికొన్ని రోజులు ఈ వర్షాలు కొనసాగనున్నాయి. వచ్చేవారం కర్ణాటక, **(మిగతా 2లో..)**




# చైనాలో మళ్లీ నియంతృత్వం




ఏ దేశమైనా ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరగాలి. ఆ దేశ ప్రజలు తమ నేతను ఎన్నుకోవాలి. పాలన చూసి ప్రజలు నాయకుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. కానీ చైనా అధినేత జిన్ పింగ్ మాత్రం తానే పూర్తి కాలం అధినేతగా ప్రకటించుకుంటున్నారు. రాజ్యాంగ సవరణ తెచ్చి మరీ చైనా అధినేతగా తాను జీవిత కాలం కొనసాగేలా జిన్ పింగ్ చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. అంటే దాదాపు 2035 వరకూ జిన్ పింగ్ చైనా అధినేతగా వ్యవహరిస్తారన్న మాట. దేశాన్ని ప్రగతి బాటలో పయనింప చేసేందుకు తానే దేశానికి నాయకత్వం వహించాలని జిన్ పింగ్ భావిస్తున్నారు. సెంట్రల్ కమిటీలో మరోసారి జిన్ పింగ్ ను చైనా కమ్యునిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశాధ్యక్షుడిగా మూడోసారి ఎన్నిక కానున్నారు. వచ్చే ఏడాదితో జిన్ పింగ్ పదవీ కాలం పూర్తవుతున్న నేపథ్యంలో సెంట్రల్ కమిటీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో జిన్ పింగ్ ను మరోసారి ఎన్నిక కానున్నారు.చైనా అధ్యక్షుడిగా జిన్ పింగ్ కు తిరుగులేని అధికారాలున్నాయి. ప్రపంచంలో చైనాను అగ్రదేశంగా నిలిపేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. 1982లో అప్పటి అధ్యక్షుడు డెంగ్ జియావో పింగ్ రాజ్యాంగ సవరణ చేశారు. ఈ సవరణ ప్రకారం ఒక వ్యక్తి రెండు సార్లకు మించి అధ్యక్షుడిగా ఉండటానికి వీలులేదు. అందుకు కారణాలు కూడా ఆయన చెప్పారు. ఇది నియంతృత్వానికి దారి తీన్తుందని ఆయన ఆనాడే చెప్పారు.కానీ నాటి నేతల మాటలను జిన్ పింగ్ పక్కన పెట్టారు. జిన్ పింగ్ చేసిన రాజ్యాంగ సవరణ ప్రకారం 2035 వరకూ ఆయనే చైనా అధ్యక్షుడిగా కొనసాగే వీలుంది. అంటే జిన్ పింగ్ 82 ఏళ్ల వరకూ చైనా అధిపతిగా కొనసాగుతారన్న మాట. చైనాలో 19వ సెంట్రల్ కమిటీ ఆరో ప్లీనరీ చైనా రాజధాని బీజింగ్‌లో ప్రారంభమైంది. ఇప్పటికే రెండు సార్లు అధ్యక్షుడిగా జిన్ పింగ్ అధికారం చేపట్టారు. ఇదిలా ఉంటే మూడో సారే కాకుండా శాశ్వతంగా అధ్యక్షుడిగా జిన్ పింగే ఉండేలా పావులు కదుపుతున్నారు. వచ్చే ఏడాది జిన్ పింగ్ పదవీకాలం ముగియనుంది. 2012లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి క్రమంగా ప్రాబల్యాన్ని పెంచుకొన్నారు జిన్ పింగ్. పార్టీలో, దేశంలోని కీలక అధికార పదవుల్లో తన వర్గీయులను నియమించుకోవడం ద్వారా స్వీయాధికారానికి ఎదురులేకుండా చేసుకున్నారు. అంతకుముందు అధికారంలో ఉన్న హు జింటావో పార్టీలో ప్రజాస్వామిక ధోరణులు, సమష్టి నాయకత్వంపై దృష్టి కేంద్రీకరించగా అందుకు భిన్నంగా ఏకస్వామ్యం, ఏక వ్యక్తి పాలనవైపు జిన్‌పింగ్ మొగ్గుచూపడం గమనార్హం. ప్రస్తుతం బీజింగ్‌లో జరుగుతున్న పార్టీ ప్లీనరీలో కేంద్ర కమిటీకి చెందిన 370 మందికిపైగా ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలుస్తోంది. ఆధునిక చైనా చరిత్రలో ఇదో కీలకఘట్టమని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే అసలు బీజింగ్ సమావేశం అజెండా బయటకు రాలేదు. సమావేశం తరవాత తీర్మానంలోని పలు అంశాలపై ఒక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ప్లీనరీ తీర్మానాలను వచ్చే ఏడాది జరిగే చైనా కమ్యూనిస్టు పార్టీ సమావేశం ఎలాంటి చర్చలూ లేకుండా ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ సమావేశం అజెండాపై ఉత్కంఠ నెలకొంది. ఇక ఇరుగుపొరుగు దేశాలతో చైనా అనుసరిస్తున్న విధానం ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. ప్రత్యేకించి భారత్‌తో డోక్లాం, లద్దాఖ్ సరిహద్దుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదుదక్షిణ చైనా సముద్రంతో పాటు తైవాన్‌పై అనుసరిస్తున్న దుందుడుకు విధానాలతో భవిష్యత్తులో మరిన్ని ఘర్షణలు నెలకొనే అవకాశముంది. చైనాలో తిరుగులేని నేతగా ఆవిర్భవించిన జిన్‌పింగ్ ఇదే వైఖరిని పొరుగుదేశాలతో పాటు అంతర్జాతీయ యవనికపై ప్రదర్శిస్తే ఎన్నో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి

## దూరం పెరుగుతున్న పోలవరం?

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఉంది. గతంలో జగన్ చంద్రబాబుని ఇవే ఆరోపణలు చేశారు కాబట్టి. తాము ఆ అవినీతి చేస్తే జనాలకు కనెక్ట్ అవుతుంది, జగన్ కూడా ఇరుకున పడుతారు అని సోము వీర్రాజు తెలివిగా పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారు. కానీ అది బూమరాంగ్ అవుతోంది మరి.నిజంగా బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి ఆరోపణల మీద విచారణ జరిపించాలి. ఎవరు పోలవరానికి ఇచ్చిన నిధులను దోచుకున్నారో జనాల ముందే పెట్టి నిరూపించాలి. అదే సమయంలో ప్రజల జీవినాడి అయిన పోలవరాన్ని కట్టి చూపించాలి. అంతే తప్ప అవినీతి జరిగింది కాబట్టి ఇంతే నిధులు ఇస్తామనడం మాత్రం క్షంతవ్యం కానే కాదు. మరి ఏపీ రాజకీయాల మీద బీజేపీకి నిజంగా ఆసక్తి ఉంటే ఆడాల్సింది తొండి ఆట కాదు, డైరెక్ట్ గా జనం మనసు గెలుచుకునే ఆట. అదే పోలవరం నిర్మాణం చేయడం. సోము వీర్రాజు కూడా బాబుని, జగన్ని తిట్టి ఉపయోగం లేదు, కేంద్రంతో చెప్పి పోలవరాన్ని పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటేనే ఏపీలో బీజేపీ బతికి బట్టకట్టేది, అదే సమయంలో ఆ పార్టీకి రాజకీయ పరపతి కూడా పెరిగేది.

## ప్రధాని మోదీ ఫిదా..

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ప్రధాని మోదీ ట్విట్ చేశారు. ”శ్రీ బీరెన్ కుమార్ బసక్ పశ్చిమ బెంగాల్‌లోని నదియాకు చెందినవారు. ఆయన ప్రసిద్ధ నేత కళాకారుడు, భారతదేశ చరిత్ర, విభిన్న సంస్కృతి అంశాలను తన చీరలో చిత్రీకరించారు. పద్మ అవార్డు గ్రహీతలతో తాను సంభాషించిన నేపథ్యంలో.. నేను ఎంతగానే ఆరాధించే ప్రత్యేక బహుమతిని ఆయన నాకు అందించారు” అంటూ ప్రధాని మోదీ ఓ ఫొటోను ట్వీట్ చేశారు.

## ఏపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలచంద్రరావుకు కావలి ఉద్యోగుల నివాళి



కావలి, నవంబర్ 13, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఓ.బాలచంద్ర రావు శనివారం నెల్లూరు లో స్వర్గస్తులయ్యారు. ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు ఖాదర్‌భాషా మాట్లాడుతూ 4వ తరగతి ఉద్యోగుల సంఘంలో దాదాపు 31సంవత్సరాలు వివిధపదవుల్లో కొనసాగుతూ ఎన్నో సమస్యలమీద అహర్నిశలు శ్రమించారని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోనిబ్బరం ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన ఆత్మకి శాంతిచేకూరాలని అధ్యక్షులు లక్ష్మయ్య, కార్యదర్శి సుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా, అసోసియేషన్ సభ్యులు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం సభ్యులు కోరారు.

## జైభీమ్‌పై చిత్ర నటులు స్పందించాలి




కావలి, నవంబర్ 13, ప్రజాపాలన ప్రతినిధి : తమిళ సినీ పరిశ్రమలో విడుదల అయిన తెలుగు డబ్బింగ్ జై భీమ్ సినిమా తెలుగు రాష్ట్రాలలో సూపర్ డూపర్ హిట్ అయిందని ఈ సినిమా గురించి తెలుగు చిత్ర పరిశ్రమ హీరోలు, నిర్మాతలు స్పందించలేదని జిల్లా దళిత సంఘర్షణ సమితి ఎస్ మల్లి వెంటనే స్పందించాలని కావలి ఆర్‌డిఓ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసారు. పాములు పట్టే గిరిజన తెగవారిని నేరస్థులుగా చిత్రీకరిస్తూ, వారిని అక్రమ కేసులలో అరెస్టు చేయడం, చిత్ర హింసలు పెట్టడం, లాకప్‌డెత్‌లలో మాయం చేయడం వంటివి విషయాలపై స్టోరీగా జైబీమ్ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా సినిమాను విడుదల చేసారని తెలిపారు. ఆ సినిమాకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని గిరిజన తెగలకు రాష్ట్రపతి అవార్డు ఇవ్వాలని, తెలుగు చిత్రపరిశ్రమకు సంబంధించి ఏ ఒక్క నటుడు కాని, నిర్మాత కాని, ఈ సినిమాపై స్పందించక పోవడం దారుణమైన విషయమని విమర్శించారు. సినిమా పరిశ్రమకు అట్టడుగు వర్గాలే టిక్కెట్లు కొని సినిమాను తిలకించి ఆర్థికంగా నిర్మాతలకు భారీలాభాలు చేకూరుస్తున్నారని తెలిపారు. వెంటనే ఈసినిమా గురించి స్పందించక పోతే తెలుగు సినీ నటుల చిత్రాలను బహిష్కరించాలని ఆర్‌డిఓ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసారు.

## ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి మధుబాబు



కావలి, నవంబర్ 13, ప్రజాపాలన ప్రతినిధి : బుచ్చిరెడ్డిపాలెం ఎన్నికల ప్రచార పర్వానికి శనివారం గడువు ముగియడంతో చివరిసారిగా అన్ని పార్టీలు భారీ ప్రదర్శనలుచేపట్టారు. శనివారం సాయంత్రం 5గంటల వరకే ప్రచారానికి అనుమతి ఉంది. దీంతో అన్ని పార్టీలు సాయంత్రం 5గంటల వరకు ప్రచారాలలో నిమగ్నమయ్యారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 6వ వార్డు అభ్యర్థి షేక్ సుల్తాన్ భాషా ఎన్నికల ప్రచారంలో కావలి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగురైతుప్రధాన కార్యదర్శి కండ్లగుంట మధుబాబునాయుడు, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ భాషా, నాయకులతో, కార్యకర్తలతో ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుచ్చిరెడ్డిపాలెం 6వ వార్డు ప్రజలను కోరారు.

## వచ్చే వారం ఈ నాలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం నాడు దక్షిణ అండమాన్ సముద్రం, దానిని ఆనుకుని ఉన్న థాయ్‌లాండ్ తీరంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. భారత వాతావరణ శాఖ ప్రకారం ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కొనసాగి, మరింత బలపడి, నవంబర్ 18 నాటికి ఆంధ్రప్రదేశ్ తీరానికి చేరుకునే అవకాశం ఉంది. అండమాన్ నికోబార్ దీవులలో సోమవారం వరకు.. కోస్తా ఆంధ్రాలో నవంబర్ 17న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. నవంబర్ 16 వరకు దక్షిణ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో 17 న ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వెల్లడించింది. నవంబర్ 17 నుంచి ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాల వెంబడి గంటకు 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం వరకు అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని మత్స్యకారులకు వాతావరణ శాఖ సూచించింది. బుధ, గురువారాల్లో ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు.

## ఆర్‌టిసి డిపోను పరిశీలించిన చైర్మన్ సుప్రజ రెడ్డి



కావలి, నవంబర్ 13, ప్రజాపాలన ప్రతినిధి :జోనల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే తనపరిదిలోని అన్ని డిపోల స్థితిగతులు సమస్యలు తెలుసుకోవడానికి పర్యటిస్తున్నానని ఆపై సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఆర్‌టిసిని అన్ని విధాల అభివృద్ధి బాటలో నిలిపేందుకు కృషిచేస్తానని ఆర్‌టిసి జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కావలి డిపోను ఆమె సందర్శించారు. బస్టాండ్, ఖాళీ స్థలాలను, గ్యారేజ్‌ను సందర్శించారు. ఆమె వెంట కావలి డిపో మేనేజర్ హరి, నెల్లూరు జోన్ ఇడి గోపినాథ్‌రెడ్డి, డిప్యూటీ సిటిఎం చిరంజీవి, ఆర్‌టిసి అధికారులు, ఉన్నారు.

# ఆగని పసిడి పరుగులు



ముంబై, నవంబరు 13, :ఫెస్టివల్ సీజన్ ముందు వరకు డల్‌గా ఉన్న బంగారం ధరలు రికార్డు లెవెల్‌లో పెరిగాయి. పసిడి రేట్లు గురువారం తొమ్మిది నెలల హైకి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు ఎక్కువ కావడంతో లోకల్‌గానూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్) లో గోల్డ్ ఫ్యూచర్స్ పది గ్రాముల ధర 0.9 శాతం పెరిగి రూ.49,292లకు ఎగిసింది. కిలో వెండి ధర ఒకశాతం పెరిగి రూ.66,570లకు దూసుకెళ్లింది. గ్లోబల్ మార్కెట్లలో ఔన్సు బంగారం (దాదాపు 28 గ్రాములు) 1,860.59 డాలర్లకు చేరుకుంది. యూఎస్‌లో ఇన్‌ఫ్లేషన్ పెరగడంతో ఇన్వెస్టర్లు ముందు జాగ్రత్తగా పసిడిని కొంటున్నారు. దీంతో డిమాండ్ పెరుగుతోంది. ఈ విషయమై కమోడిటీస్ ఎక్స్‌పర్ట్ అమిత్ ఖరే మాట్లాడుతూ "అమెరికాలో ధరలు పెరిగాయి. చైనాలోనూ ఇన్‌ఫ్లేషన్ ఎక్కువే ఉంది. అందుకే బంగారానికి గిరాకీ ఎక్కువయింది. అమెరికాలో కన్జ్యూమర్ రేట్లు గత నెల విపరీతంగా పెరిగాయి” అని ఆయన వివరించారు. ఇన్‌ఫ్లేషన్‌తోపాటు వడ్డీరేట్లపైనా ఆందోళన కూడా బంగారానికి డిమాండ్ పెరిగేందుకు కారణమైందని ప్రాఫీషియెంట్ ఈక్విటీస్ లిమిటెడ్ ఫౌండర్, డైరెక్టర్ మనోజ్ దాల్మియా చెప్పారు. అయితే ఇప్పటికీ రేట్లు అదుపులోనే ఉన్నాయని వివరించారు. "ఈ ఏడాది ఆగస్టులో పసిడి ధర రూ.48 వేల సమీపానికి చేరుకున్నప్పటి నుంచి ధరలు పుంజుకుంటున్నాయి. డౌన్‌ట్రెండ్ ముగిసింది. పండగలూ కలిసి వచ్చాయి. సాధారణంగా డిసెంబరు?జనవరిలో ధరలు పెరుగుతుంటాయి'' అని అన్నారు. మామూలుగా అయితే డాలరు బలపడితే బంగారం ధరలు తగ్గుతాయి. ప్రస్తుతం ఇట్లాంటి పరిస్థితి కనిపించడం లేదు. రూపాయితో డాలర్ మారకం విలువ 15 నెలల హైకి చేరినప్పటికీ బంగారం ధరలూ పైపైకే వెళుతున్నాయి. కరోనా నష్టాలను భరించడానికి కంపెనీలకు ప్రభుత్వాలు ఇచ్చే స్టిములస్‌లు తగ్గడం, చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గించడం లేదా అలాగే ఉంచడం వంటివి కూడా గోల్డ్‌రేట్ల పెరుగుదలకు కారణమయ్యాయి. ఇన్‌ఫ్లేషన్ పెరిగినప్పటికీ వడ్డీ రేట్లను పెంచబోమని అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ తాజాగా ప్రకటించింది. ఆర్‌బీఐ కూడా వడ్డీరేట్లలో మార్పులను తీసుకురావడానికి ఇష్టపడలేదు. బంగారంతోపాటు ఇతర విలువైన మెటల్స్ ధరలూ పైకి వెళ్తున్నాయి. స్పాట్ సిల్వర్ ఔన్స్ ధర 1.2 శాతం పెరిగి 24.91 డాలర్లకు(దాదాపు రూ.1,628) చేరింది. ప్లాటినమ్ రేట్లు 1.4 శాతం పెరిగి 1,082 డాలర్లకు చేరుకున్నాయి. ఔన్సు పలాడియం రేటు 1.5 శాతం పెరిగి 2,050.23 డాలర్లు పలుకుతోంది. అయితే ఇప్పుడున్న ధరలతో ఇన్వెస్ట్‌మెంటు కోసం బంగారాన్ని కొనడం తెలివైన పని కాదని అమిత్ ఖరే అన్నారు. కొంత కరెక్షన్ వచ్చే దాకా ఎదురుచూడటమే మంచిదని ఆయన వివరించారు. అమెరికా ఆర్థిక పరిస్థితుల్లో మార్పులే బంగారం ధరలు పెరగడానికి ముఖ్య కారణం. అక్కడ కన్జ్యూమర్ ప్రైస్‌లు అక్టోబరులో 6.2 శాతం పెరిగాయి. 1990 తరువాత ఇవి ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి. యూఎస్? కామెక్స్‌లో బంగారం ధర ఇటీవల 40 డాలర్ల వరకు పెరగడంతో ఇండియా ఎంసీఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ రేటు రూ.49 వేలకు చేరాయి. అయితే తమ దేశంలో కన్జ్యూమర్ ప్రైస్‌లు మరింత పెరిగితే మాత్రం వడ్డీరేట్లను తగ్గించడానికి అవకాశాలు ఉన్నాయని యూఎస్ ఫెడ్ ఆఫీసర్లు ఇటీవల ప్రకటించారు. ఇదే జరిగితే ధరలు దిగిరావడానికి అవకాశం ఉంటుంది. మరికొన్ని రోజుల వరకు అయితే ధరల ట్రెండ్ ఇలాగే ఉంటుంది. బయ్ జోన్ రూ.48,800 కాగా, టార్గెజ్ జోన్ రూ.49,300. సెల్ జోన్ రూ.48,600 కంటే తక్కువ ఉంటే టార్గెట్ జోన్ రూ.48,300 అవుతుంది.






# ఎడారిని తలపిస్తున్న కారంపూడి వీర్లగుడి ప్రాంతం

కారంపూడి, నవంబర్13 ప్రజాపాలన ప్రతినిధి : పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ నాటి రణక్షేత్రమే నేటి కార్యమపూడి దాయాదుల పోరులో భాగంగా మహాభారతాన్ని తలపించేదే ఈ పల్నాటి చరిత్ర ఆంధ్ర కురుక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన పలనాటి యుద్ధం తెలుగు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. ఈ ప్రాంతంలో పల్లవులు నివసించారు అందువలనే ఒకప్పటి పలవనాడుని నేడు పలనాడు గా పిలవబడుతుంది వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ దేశంలో చేపట్టగా రెండవది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంటూరు జిల్లా పలనాడు ప్రాంతంలోని నాటి కార్యమపూడి నేటి కారంపూడిలో ఉత్సవాలు జరుగుతాయి. 11వ శతాబ్దంలో కార్యమపూడిలో పలనాటి యుద్ధం జరిగింది అని చరిత్ర చెపుతుంది బ్రహ్మనాయుడు నాయకురాలు నాగమ్మలకు మధ్య ఆధిపత్య పోరులో భాగమే ఈ పలనాటి యుద్ధం. కార్తీక పౌర్ణమి నాడు పడిగం కట్టి ఉత్సవాలకు శ్రీకారం చుట్టి ప్రతి ఏటా కార్తీక అమావాస్య రోజు పలనాటి ఉత్సవాలు కారంపూడిలో ప్రారంభమై ఐదు రోజుల పాటు ఎంతో ఘనంగా జరుగుతాయి. కార్తీక అమావాస్య రోజునే పలనాటి వీరారాధన ఉత్సవాలు ఎందుకు ప్రారంభం అవుతాయి అంటే పలనాటి యుద్ధ సమయంలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు కారంపూడిలోని నాగులేరు ప్రక్కనే గల రణక్షేత్రంలో యుద్ధం జరిగినట్లు చరిత్ర చెపుతుంది. ఆ యుద్ధంలో అమరులైన వీరులను స్మరించుకునే ఉద్దేశంతో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కారంపూడిలో వీరుల ఉత్సవాలను కారంపూడిలో నిర్వహిస్తారు. ఈ వీరుల దేవాలయం ఔరంగజెబ్ పాలనలో మంత్రులుగా పనిచేస్తున్న జఫార్, ఫారిద్ అనే ఇద్దరు ముస్లింలు ఈ దేవాలయాన్ని నిర్మించారని చరిత్ర చెపుతుంది. అంతేకాకుండా జఫార్, ఫారిద్ సమాధులు ఇప్పటికి వీర్లగుడి ప్రాంగణంలోనే ఉన్నాయి. అలాంటి ఎంతో ఘనచరిత్ర గల వీరుల దేవాలయం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని చెప్పవచ్చు. వీరారాధనఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో నివసిస్తున్న వీరాచారవంతులు కచ్చితంగా కారంపూడి ఉత్సవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఉత్సవాలు పిడుగు వంశం వారి ఆదీనంలో ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి. ఉత్సవాల బాధ్యతను పిడుగు వంశం వారికీ స్వయంగా బ్రహ్మనాయుడు ఏ అప్పచెప్పినట్లు చరిత్ర చెపుతుంది. పలనాటి చరిత్రకు ఎంతో విశిష్టత ఉన్నప్పటికీ ఉత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు లేక ఆలయప్రాంగణంలో బండల మీద లేదా కారంపూడిలోని వివిధ పాఠశాలలలో వసతులు ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి కనపడుతుంది. వీర్ల గుడి ప్రాంగణంలో చరిత్ర చిహ్నాలు కూడా చెదిరిపోయే ప్రమాదం ఉంది. తిరునాళ్ల సమయంలో మహిళలు ఇబ్బందులు చెప్పలేనివి కనీసం వారి కోసం తూతూ మంత్రంగా స్నాన ఘట్టలు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ఉత్సవాల సమయంలో పంచాయతీ అధికారులు చేతులు దులుపుకుంటారు. వీర్లగుడి ప్రాంతం ఎడారిని తలపిస్తుంది పిచ్చి చెట్లతో ఆ ప్రాంతం అంత అధ్వానంగా కనిపిస్తుంది. దేవాలయం చుట్టూ వీరారాధన ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో కనీసం పారిశుధ్య పనులు కూడా చేపట్టని పరిస్థితి కనబడుతుంది. వీర్ల దేవాలయానికి ఎదురుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరింగ్ ఉంది కనీసం దీనికి మోటార్ బిగించాలన్న ఆలోచన అధికారులకు తట్టడంలేదు. మహిళల కోసం స్నానాలు తరువాత బట్టలు మార్చుకునేందుకు రెండు గదులను దివంగత నేత వైయస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో మహిళల కోసం నిర్మించారు ఏప్పటికి ఆ గదులు తాళాలు వేసి ఉంటాయి తప్ప భక్తులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు అన్నా ప్రచారం వినబడుతుంది. అంతేకాకుండా మహిళలకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు అనేది అక్షర సత్యంగా చెప్పవచ్చు. దేవాలయ ప్రాంగణం ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో అంధకారంగా ఉంటుంది పలనాటి చరిత్రను చాటిచెప్పే కారంపూడిలోని వీర్ల దేవాలయ అభివృద్ధిని పట్టించుకునే నాధులే కరువయ్యారని చెప్పవచ్చు. గతంలో ఎమ్మెల్సీ గా పనిచేసిన కారంపూడి మండలం గాదెవారిపల్లికి చెందిన ఎమ్మెల్సీ టీజీవీ. కృష్ణారెడ్డి వీర్లదేవాలయ అభివృద్ధికి రెండు కోట్లు మంజూరు అయ్యాయని గతంలో ప్రకటించినప్పటికి అవి ఇప్పటికి మంజూరు అయ్యాయా లేదా అనేది అర్థం కానీ ప్రశ్నగా మిగిలింది. గతంలో జరిగిన ఉత్సవాలకు మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి పలనాటి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నుండి రెండు లక్షల నిధులు మంజూరు చేయించారు. పలనాటి ఉత్సవాలలో అతి ప్రధానమైనది మూడవ రోజు మందపోరు కార్యక్రమంలో భాగంగా అలనాడు బ్రహ్మనాయుడు కులమతాలకు అతీతంగా చేపట్టిన చాపకుడు కార్యక్రమన్ని ఇప్పటికి నిర్వహిస్తూనే ఉంటారు. గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు కారంపూడికి చెందిన పలువురు వ్యాపారులు, పలు స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమనికి ఆర్థికంగా సహాయంచేస్తూ పల్నాటి ఉత్సవాల సమయంలో ఈ చాపకుడు కార్యక్రమన్ని ఘనంగా నిర్వహిస్తారు. డిసెంబర్ లో జరగనున్న పల్నాటి ఉత్సవాలకు మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి.రామకృష్ణారెడ్డి , ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లు ప్రత్యేక శ్రద్ధచూపి ఎంతో ఘనంగా జరిగే పల్నాటి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నుండి 20 లక్షల నిధులు మంజూరు చేయించేలా కృషిచేయాలని వీరాచారవంతులు, ప్రజలు కోరుతున్నారు. ఇదిఇలా ఉండగా ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో కనీసం కన్నెత్తి చూడరు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు దేవాదాయ శాఖ విరచారఉత్సవాల పట్ల పట్టిపట్టనట్లు వ్యవహారిస్తుందని ఆచారవంతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పల్నాటి ఉత్సవాల సమయం దెగ్గర పడుతుండటంతో ముఖ్యంగా పంచాయతీ, రెవిన్యూ, దేవాదాయ, విద్యుత్, నీటిపారుదలశాఖ, ఎన్ఎస్పి అధికారులు మండలస్థాయి అధికారులైనా తహసీల్దార్, ఎంపిడిఓ లు పలనాటి ఉత్సవాల పై ఇప్పటి నుండే ప్రత్యేక ద్రుష్టి పెట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఉత్సవాలకు వచ్చే భక్తులకు కనీస సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని పలనాటి వీరాచారావంతులు అధికారులను కోరుతున్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ప్రత్యేకంగా శ్రద్ధచూపి పల్నాటి ఉత్సవాలకు వచ్చే భక్తులకు, ఆచారవంతులకు అన్ని వసతులు కల్పించేలా కృషిచేయవలసిన ఆవశ్యకత స్థానిక ప్రజాప్రతినిధుల పై ఉందని చెప్పవచ్చు. ఇప్పటికైనా ఎంతో ఘన చరిత్ర కలిగిన పల్నాటి ఉత్సవాలు త్వరలో ప్రారంభం అవుతున్న తరుణంలో దేవాలయ అభివృద్ధికి కృషి చేయవలసిన బాధ్యత అధికారుల, స్థానిక ప్రజాప్రతినిధుల పై ఎంతైనా ఉంది.

## మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ విషయంలో ముఖ్యమంత్రి జగన్ మాట తప్పారు..!మడమ తిప్పారు..!: రావు సుబ్రహ్మణ్యం





చిలకలూరిపేట:( ప్రజా పాలన ప్రతినిధి) నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల, పాదయాత్రలో భాగంగా బహిరంగ సభలో మర్రి రాజశేఖర్ కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటను తప్పారని, జగన్మోహన్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు అనే ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. అమరావతి రాజధానిగా ఉండాల్సిందే అని మాట తప్పడంతో పాటు అనేక అంశాల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవగానే మాటతప్పారని,ఉద్యోగుల సీపీఎస్ రద్దు వారం రోజుల్లో చేస్తానని నమ్మబలికి ఉద్యోగులకు మొండి చెయ్యి ఇచ్చిన ఘనత సాధించారని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ వైస్సార్సీపీ సీటు వదులుకుంటే ఎమ్మెల్సీ ఇచ్చి మర్రి రాజశేఖర్ ను మంత్రిగా చేస్తానని చిలకలూరిపేట నడిబొడ్డున నిలబడి హామీ ఇచ్చిన జగన్ మర్రి రాజశేఖర్ కమ్మ కులస్తుడు కావడంతో కమ్మకులాన్ని అణగా దొక్కాలనే ఆలోచన చేశారని అన్నారు. ఆయనకు చివరి వరకూ వేచి చూసేలా చేసి ఎమ్మెల్సీ ఇవ్వకుండా ప్రక్కన పెట్టారని,ఇది చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో ప్రజలను, ఆయన అభిమానులను మోసం చేయడమే అని రావు సుబ్రహ్మణ్యం అన్నారు. వైస్సార్సీపీలో పదవులకు సంబంధించిన విషయంగా ఈ అంశాన్ని చూడలేమని ఎమ్మెల్సీ,మంత్రి పదవి రాజ్యాంగ బద్ధమైన వి కనుక చిలకలూరిపేట కు రావాలనే ప్రజల ఆకాంక్ష ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీరుగార్చడం వైస్సార్సీపీ పార్టీకి నష్టం కలిగించే విషయం అని మర్రి రాజశేఖర్ అభిమానులు మరోసారి మోసపోయిన విషయాన్ని గ్రహించి చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో వైస్సార్సీపీ ని పునాదులు పెకళించి వేస్తారని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. నియోజకవర్గ పరిధిలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైస్సార్ కాంగ్రెస్ పాలన ఈ సంఘటనతో అంతిమ క్షణాలు లెక్కించడం మొదలు అయిందని ఆయన జోస్యం చెప్పారు.

## జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంపై తహశీల్దార్ సమీక్ష



చిలకలూరిపేట : (ప్రజా పాలన ప్రతినిధి) స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శనివారం గ్రామ రెవెన్యూ అధికారులతో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కు సంబంధించి సమీక్షా సమావేశం జరిగింది. తహశీల్దారు జి.సుజాత, డిప్యూటీ తహశీల్దారు, సీనియర్ సహాయకులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జి.సుజాత మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ప్రవేశపెట్టిన జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం సంబంధించి చర్చించారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా రుణాలు పొంది ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఈ పథకం ద్వారా రుణాలు ఏవీ కూడా బాకీ లేనట్లుగా ధ్రువీకరణ పత్రాలు కూడా పొందవచ్చుఅన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు గ్రామీణ ప్రాంతములలో పదివేల రూపాయలు, పట్టణ ప్రాంతములలో 15 వేల రూపాయలు చెల్లించవలసి ఉంటుందన్నారు. ప్రత్యేకత ఈ ప్రక్రియ పూర్తి చేయాలని తాహసిల్దార్ అధికారులకు సూచించారు.

## పూసపాటి బాలాజి కి యస్ఈఆర్పీ సీఈఓ, ఇంతియాజ్ ఐఏఎస్ చేతుల మీదుగా నేషనల్ సేవా పురస్కారం



చిలకలూరిపేట : (ప్రజాపాలన దినపత్రిక) : పట్టణములోని శ్రీ దత్తసాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి కి నెల్లూరు కు చెందిన పినాకిని యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో శనివారం గుంటూరు హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో జరిగిన జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకొని చాచ నెహ్రూ అవార్డ్స్ 2021 అవార్డ్స్ లో బాగముగా సమాజ సేవ,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అందరి మన్ననలు పొందుతూ,అనేక గుర్తింపు పురస్కారాలు పొందిన ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి ని అనేక జిల్లాల కలెక్టర్ గా పనిచేస్తూ ఇప్పుడు సిఇఓ గా సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ(యస్ ఈఆర్పీ) ఆంధ్రప్రదేశ్ గా పనిచేస్తున్న శ్రీ ఇంతియాజ్ (ఐఎయస్ ) బాలాజి ని ఘనం గా సత్కరించి అవార్డ్ ను ప్రధానం చేశారు,ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి లు శ్రీ జూపూడి రంగరాజు చైర్మన్ హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ,వేముల హాజరత్తయ్య వాసవి పరివార్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు,రామచంద్ర రాజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్ష్యులు,పెర్నపాటి శ్రీ రామరాజు గారు బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష్యుడు,పీనాకిని యూత్ వెల్ఫేర్ అధ్యక్ష్యులు మురళి మోహన్ రాజు తదితరులు పాల్గొని,బాలాజి కి అవార్డ్ అందజేశారు. రాష్ట్ర వ్యాప్తముగా 20 మందివిద్యార్థులు ను గుర్తించి వారికి బాలాల ఆవార్డ్స్ 2021 ను అందజేశారు.పలు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు.

## గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి: కావూరి రమాదేవి



చిలకలూరిపేట : (ప్రజాపాలన దినపత్రిక) పటణంలోని శాఖా గ్రంథాలయంలో 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి కావూరి రామాదేవి వెల్లడించారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు ఉంటాయని పేర్కొన్నారు. 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో శాఖా గ్రంథాలయంలో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు , విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయ అధికారిణి పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన ... పుస్తక పఠనం ... పలు పోటీలు ఉంటాయని వెల్లడించారు. వారోత్సవాలకు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు విద్యపై ఆసక్తిని పెంపొందింప చేసేందుకు ఉపాధ్యాయులు ... విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారూ


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం


ఆదివారం 14, నవంబరు 2021

## క్రికెట్ ఒక ఆట, యుద్ధం కాదు

ఏ భారతీయ పౌరుడయినా (ప్రస్తుత సందర్భంలో షమి) తన మత విశ్వాసాల కారణంగా అవమానానికి గురయినప్పుడు ప్రతి ఇతర భారతీయ పౌరుడు కూడా తానూ అవమానానికి గురయినట్టు ఆవేదన చెందాలి. శ్వేత జాత్యహంకారి ఒకడు 51 మంది ముస్లింలను హతమార్చినప్పుడు న్యూజిలాండ్ ప్రధానమంత్రి జెసిండా అర్డెర్న్ మూడు సామాన్య మాటలతో తమ దేశ పౌరులు అందరినీ సమైక్యపరిచారు. '%షవ ఖతీవ శీఅవ%' అని ఆమె అన్నారు. మనదేశంలో ఇప్పుడు అలాంటి మాటలనే వినాలని నేనూ కోరుకుంటున్నాను. టీ20 వరల్డ్‌కప్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 14న ముగియనున్నది. విజేత ఎవరు అన్న విషయమై ఒకటే ఉత్కంఠ. భారత్ మాత్రం కాదు. మన దేశం ఆడిన మొదటి రెండు మ్యాచ్‌లలో పాకిస్థాన్, న్యూజిలాండ్ మన జట్టును పెద్ద దెబ్బ తీశాయి. మొదటి మ్యాచ్‌లో భారత్‌ను పాకిస్థాన్ పది వికెట్లతో ఓడించింది. రెండో మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఎనిమిది వికెట్లతో భారత్‌పై గెలిచింది. క్రికెట్ ఆడే మరే ఇతర దేశం వలే పాకిస్థాన్ కూడా ప్రశస్త ప్రతిస్పర్ధి. అయితే భారత్‌పై పాకిస్థాన్ ఆడుతున్నప్పుడు ఆ క్రీడా పోటీని చూసి తీరవలసిందే. ఎందుకంటే ప్రత్యర్థిని ఓడిస్తానని ప్రతిన బూనిన శత్రువుల మధ్య జరిగే పోరాటంగా ఇంటా బయటా వీక్షకులు పరిగణించడం పరిపాటి. లక్షలాది భారతీయులు, పాకిస్థానీయులు ఒక సాధారణ ఆట విషయంలో అటువంటి విరోధ వైఖరి చూపడానికి కారణం కేవలం క్రికెట్‌కు పరిమితమైన స్పర్ధ కాదేమోనని నేను అనుకుంటున్నాను.క్రికెట్ ఒకప్పుడు మన దేశంలో పట్టణ ప్రాంతాలకు, చాలవరకు మధ్యతరగతి ప్రజలకు పరిమితమైన ఆటగా ఉండేది. ఆటగాళ్ళను అభిమానించేవారే గానీ, ఆరాధించేవారు కాదు. క్రికెటర్లు తమ వ్యక్తిగత జీవితాలలో సాధారణ ఉద్యోగాలు చేస్తుండేవారుబీ వారి సతీమణులు సెలబ్రిటీలు అయ్యేవారు కాదు. క్రీడాకారులకు స్వల్ప మొత్తాలే చెల్లించేవారుబీ క్రికెట్ ఆడడం ద్వారా వారు చెప్పుకోదగ్గ మొత్తాలను కూడా ఆర్జించే వారు కాదు. వివిధ ఉత్పత్తుల ప్రచారానికి తోడ్పడడం ద్వారా వారు ఆర్జించేది కూడా ఏమంత ఎక్కువగా ఉండేది కాదు (బాంబేలోని బ్రబౌర్న్ స్టేడియానికి సబర్బన్ ట్రైన్‌లో వెళ్ళేవాడినని ఒక టెస్ట్మ్యాచ్‌లో ఆడినందుకు రోజుకు రూ.50 ఇచ్చేవారని ప్రముఖ క్రికెటర్ బాపునాద్ కర్ణి చెప్పారు).ఇప్పుడు క్రికెట్ గుర్తించలేని విధంగా మారిపోయింది. దశాబ్దాల పాటు అందరికీ తెలిసినది ఐదురోజుల టెస్ట్ క్రికెట్ మాత్రమే. చాలా నెమ్మదిగా, తరచు విసుగు పుట్టిస్తూ విజయం ఎవరికి దక్కుతుందో ఒక పట్టాన చెప్పలేని విధంగా సాగుతుండేది. ఆట 'డ్రా' అయ్యే ప్రసక్తే ఉండేది కాదు. ఎందుకంటే ఆ పోటీ తప్పకుండా ఒక 'విజేత'ను సృష్టించేది. 20%--%ఓవర్ వెర్షన్‌ను ప్రవేశపెట్టిన తరువాత క్రికెట్ చాలా విచిత్రంగా మారిపోయింది. తదుపరి మార్పు ఏమిటో ఎవరికీ తెలియదు. అయితే అది వీక్షకులను మరింత ఉత్సాహపరిచే ఉద్దేశ్యంతో జరుగుతుందని నిశ్చితంగా చెప్పవచ్చు. 3 రోజుల టెస్ట్‌మ్యాచ్ రావచ్చని నేను ఊహిస్తున్నాను. చాలా దేశాలు క్రికెట్ ఆడుతున్నాయి. చాలా మంది ఆటగాళ్ళు ఇప్పుడు చిన్న పట్టణాల నుంచి జాతీయ టీమ్‌లకు ఎంపికవుతున్నారు. టీ20 వరల్డ్‌కప్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన అఫ్ఘానిస్థాన్ రెండు మ్యాచ్‌లలో విజయం సాధించింది. టీ20 వరల్డ్‌కప్‌లో ఆడిన పన్నెండు దేశాలు ఆంగ్లభాష మాట్లాడే దేశాలు కావడం ఒక విశేషం. అయితే ఆటగాళ్లు తమ జట్టు సహచరులతో హిందీ, ఉర్దూ, బెంగాలీ, సింహళ, పర్షియన్, పస్తో, ఆఫ్రికన్స్ వంటి భాషల్లో మాట్లాడుకుని ఉంటారని నిశ్చితంగా చెప్పవచ్చు. ఇంగ్లీషేతర భాషలు మాట్లాడే దేశాలకు, ముఖ్యంగా యూరోప్, దక్షిణ అమెరికాకు క్రికెట్ వ్యాపించినప్పుడు అది నిజంగా ఫుట్ బాల్ లేదా టెన్నిస్ మాదిరిగా అంతర్జాతీయ క్రీడ అవుతుంది.భారత్, పాకిస్థాన్ క్రికెట్ క్రీడాక్షేత్రంలో తమను తాము ప్రతిస్పర్ధులుగా కంటే శత్రువులుగా పరిగణించడం చాలా కలవరం కలిగిస్తుంది. ఈ రెండు దేశాల ఆటగాళ్ల మధ్య జరిగే ఏ ఇతర క్రీడా పోటీ కూడా క్రికెట్ వలే విరోధభావాన్ని జనింపచేయడం లేదు. ఒలింపిక్ జావెలిన్ చాంపియన్ నీరజ్ చోప్రా పాకిస్థానీ క్రీడాకారుడు అర్షద్ నదీంపై విజయం సాధించినప్పుడు పాకిస్థానీయులు ఎవరూ ఆగ్రహావేశాలకు లోను కావడం లేదు. ఆ జావెలిన్ పోటీలో పాకిస్థానీ గెలిచినప్పటికీ భారత్‌లో అటువంటి ప్రశాంత వాతావరణమే ఉండేదనడంలో సందేహం లేదు. భారత్, పాకిస్థాన్‌లలోని విద్యావంతులలో సైతం క్రికెట్ ఎందుకు అనాగరిక భావోద్వేగాలకు కారణమవుతోంది? రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధాలు, సీమాంతర ఉగ్రవాద కార్యకలాపాలు, రాజకీయ వ్యవహారాలే అందుకు కారణమని పలువురు భావిస్తున్నారు. అయితే హాకీ, బాక్సింగ్ మొదలైన వాటిలో రెండు దేశాల మధ్య పోటీ ఎప్పుడూ అక్కడా ఇక్కడ ఎటువంటి తీవ్ర భావోద్వేగాలకు కారణమవలేదు. మరింత ఆందోళనకరమైన విషయమేమిటంటే ఈ పరస్పర విరోధం ఆటవికంగా వ్యక్తం కావడం. ఇందులో భాగమే క్రీడాకారులపై విద్వేషదాడులు. పాకిస్థాన్ చేతిలో భారత్ ఓడిపోయిన అనంతరం మహమ్మద్ షమిపై సామాజిక మాధ్యమాలలో పోకిరీ వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. ఆయన్ని అనేక విధాల దుర్భాషలాడారు. లోపాయికారీగా పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించాడని నిందించారు. షమి ముస్లిం మతస్థుడు కావడం వల్లే ఆయనపై అటువంటి ఆరోపణలు చేయడం జరిగిందనడంలో సందేహం లేదు. ఇది గర్హనీయం. ఇంతకంటే హాస్యాస్పదమైన ఆరోపణ మరొకటి ఉండబోదు. షమి అద్భుత బౌలింగ్ టీమిండియాకు అనేక విజయాలు సాధించి పెట్టిందన్న వాస్తవాన్ని ఆ పోకిరీ వ్యాఖ్యలు చేసిన దురభిమానులు విస్మరించారు. షమి వలే భారత్‌కు మహత్తర విజయాలు సాధించిన ముస్లిం క్రికెటర్లు ఎంతో మంది ఉన్నారు. వారందరూ భారత్‌కు గర్వకారకులే. భారతీయ క్రికెట్ అభిమానులు ఎవరికైనా వెంటనే జ్ఞాపకం వచ్చే పేర్లలో కొన్ని: మహ్మద్ అజరుద్దీన్, అబ్బాస్ అలీ బేగ్, సలీం దురాని, కీర్తిశేషుడు మన్సూర్ అలీ ఖాన్ (నవాబ్ ఆఫ్ పటౌడి).దేశ పాలనా విధానాలలోని సంకుచితత్వం క్రీడారంగాన్ని, క్రీడాభిమానులను ముఖ్యంగా క్రికెట్ ప్రేమికులను ఆవహించినట్టు అనిపిస్తోంది. భారతదేశ అత్యుత్తమ రచయితలు, కవులు, సంగీతవేత్తలు, చిత్రకారులు, నటులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, న్యాయవాదులు, వాస్తు శిల్పులు, వ్యాపారవేత్తలు, శాసనసభ్యులు చాలామంది ముస్లింలే. షమిపై వెల్లువెత్తిన పోకిరీ వ్యాఖ్యలను టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ ఖండించడం అభినందనీయం. షమిని నానావిధాలుగా నిందించిన వారిని 'వెన్నెముకలేని వ్యక్తులు'గా కోహ్లీ గర్హించడం సముచితంగా ఉంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా అదే విధంగా గర్హించారు. అయితే క్రీడాశాఖ మంత్రి మౌనం వహించడం దురదృష్టకరం. ఏ భారతీయ పౌరుడయినా (ప్రస్తుత సందర్భంలో షమి) తన మత విశ్వాసాల కారణంగా అవమానానికి గురయినప్పుడు ప్రతి ఇతర భారతీయ పౌరుడు కూడా తానూ అవమానానికి గురయినట్టు ఆవేదన చెందాలి. శ్వేత జాత్యహంకారి ఒకడు 51 మంది ముస్లింలను హతమార్చినప్పుడు న్యూజిలాండ్ ప్రధానమంత్రి జెసిండా అర్డెర్న్ మూడు సామాన్య మాటలతో తమ దేశ పౌరులు అందరినీ సమైక్యపరిచారు. '%షవ ఖతీవ శీఅవ%' అని ఆమె అన్నారు. మనదేశంలో ఇప్పుడు అలాంటి మాటలనే వినాలని నేనూ కోరుకుంటున్నాను.1

# రాజ్యాంగ ఆదేశాలను ఆచరిస్తున్నామా?

మన ప్రజాస్వామ్యం, బ్రిటన్‌లో వలే భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ప్రభవించిన ఉద్యమం కాదు. వలసపాలనపై పోరులో అది అంకురించింది. నిశ్చిత పరిమితులతో ప్రారంభమయిన భారతీయ ప్రజాస్వామ్యం ఆదర్శప్రాయమైన పరిపూర్ణతను అది ఇంకా సాధించవలసి ఉంది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ప్రభుత్వ విధానాల అంతిమ లక్ష్యాలుగా మాత్రమే ఉన్నాయి గానీ, తక్షణ లక్ష్యాలుగా లేవు. అంతిమ లక్ష్యాలను సమగ్రంగా సాధించినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సమున్నతమవుతుంది. ఇంగ్లండ్‌ను ఒక ప్రజాస్వామిక వ్యవస్థగా రూపొందించేందుకు ఇంగ్లీష్ ప్రజలు తమ భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాడారు. భారత్‌ను ఒక ప్రజాస్వామిక దేశంగా నిర్మించేందుకు భారతీయులు న్యాయబద్ధంగా బ్రిటిష్ వలసపాలనను ప్రతిఘటించారు. బహుళ కులాలు, వివిధ మతాలు, అనేక సామాజిక సముదాయాలను సమైక్యపరిచి పరాయి పాలకులకు వ్యతిరేకంగా పోరాడడం ద్వారా భారతీయులు ప్రజాస్వామ్యాన్ని సాధించుకున్నారు. సమానత్వం, సౌభ్రాతృత్వం జాతీయోద్యమ లక్ష్యాలుగా భాసించాయి. సామాజిక న్యాయం, సంక్షేమ భావనలను రాజ్యాంగ మూలస్తంభాలుగా రాజ్యాంగ నిర్మాణ సభ భావించింది. భారతీయులకు ప్రజాస్వామ్యం అంటే 'ప్రజల అధికారమే'. 'ప్రజలమైన మేము' అన్న భావస్ఫూర్తితోనే భారతీయులు తమ రాజ్యాంగాన్ని రూపొందించుకుని, తమకుతాము సమర్పించుకున్నారు. ఆ 'ప్రజలు' ఎవరు? బ్రిటిష్ వలసపాలకులు ఆ 'ప్రజల'ను తొలుత 'భారతీయులు'గా గుర్తించారు.. ఇరవయో శతాబ్ది తొలి దశకాలలో 'భారతీయుల'ను బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు, దళితవర్గాలు, నేరస్థతెగలు, సర్వాత్మవాదులుగా గుర్తించారు. క్రమేణా వారు స్వప్రయోజన సాధక బృందాలుగా పరిణతి చెందారు. తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించారు 1917 ప్రాంతంలో బాల గంగాధర తిలక్ నేతృత్వంలో సమర శీల స్వాతంత్ర్యోద్యమాలు ఉధృతంగా సాగుతుండగా బ్రాహ్మణేతరులు, దళితవర్గాలు విభిన్న సామాజిక బృందాలుగా సంఘటితమయ్యారు. నెహ్రూవియన్ కాంగ్రెస్ వారి ఆకాంక్షలను సొంతం చేసుకుంది. వారి ఆరాటాలను గ్రహించింది. కనుకనే రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశంలోనూ, 1947 ఆగస్టు 15 తొలి క్షణాలలో నెహ్రూ వెలువరించిన చరిత్రాత్మక ప్రసంగాలలోను ఆ గుర్తింపు, గ్రహింపు స్పష్టంగా కనిపించింది. జీవన సమస్యలతో బాధపడుతున్న కోట్లాది ప్రజలే 'నవ భారతదేశం' అని ఆయన నిర్వచించారు. పేదరికాన్ని, అజ్ఞానాన్ని, అవకాశాలలో అసమానతలను రూపుమాపడమే దేశం ముందున్న




కర్తవ్యమని నెహ్రూ ఉద్ఘాటించారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రజాస్వామ్యం. ప్రజల అధికారమే ప్రజాస్వామ్యం అని ఆ తరం విద్యావంతులు, రాజకీయవేత్తలు విశ్వసించారు. అయితే మన ప్రజాస్వామ్యం భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ప్రభవించిన ఉద్యమం కాదు. వలసపాలనపై పోరులో అది అంకురించింది. కనుక భారతీయ ప్రజాస్వామ్యం నిశ్చిత పరిమితులతో ప్రారంభమయింది. ఆదర్శప్రాయమైన పరిపూర్ణతను అది ఇంకా సాధించవలసి ఉంది. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య భావనను సమగ్రంగా పొందుపరిచింది. 'చట్టం ముందు అందరూ సమానులే' అని అధికరణ 14 స్పష్టం చేయగా, 'ప్రభుత్వోద్యోగాలలో అందరికీ సమానావకాశాలు' ఉంటాయని అధికరణ 16 చెప్పింది. అధికరణ 17 అంటరానితనాన్ని నిషేధించింది. పక్షపాత వైఖరులు, భయంకరమైన వివక్ష సర్వత్రా ఉన్న భారతీయ సమాజంలో సమానత్వాన్ని చట్టబద్ధం చేయడంతో పాటు సామాజిక వివక్ష, అస్పృశ్యత చట్ట విరుద్ధమని భారత రాజ్యాంగం ప్రకటించింది. భారత్ 'అనేక అంతరాలు, అసమానతలపై ఆధారపడ్డ సమాజం' అని రాజ్యాంగ సభ భావించింది. సమానావకాశాలు కల్పించవలసిన అవసరాన్ని గుర్తించింది. సమాజంలో అట్టడుగున ఉన్న సామాజికుల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టవలసి ఉందని నిర్దేశించింది. ఇదిగో, ఈ విధ్యుక్త ధర్మ నిర్వహణకే ప్రజాప్రాతినిధ్య సంస్థలు, ప్రభుత్వోద్యోగాలలో వెనుకబడిన, అణగారిన కులాలు, బృందాలకు రిజర్వేషన్లను ప్రవేశపెట్టారు. అంటరాని కులాలు, ఇతర బలహీన వర్గాల వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకునే దేశ పౌరులకు ప్రాథమిక హక్కులు సమకూర్చారు. ?అవును, ఈ ప్రాథమిక హక్కులే భారత ప్రజాస్వామ్యానికి నిజమైన పునాది. అనాది నుంచి మన సమాజంలో ఉన్నతవర్గాల వారు శ్రామికశ్రేణులను అన్ని విధాల దూరంగా ఉంచారు. అంటరానివారిని చేశారు. భారత రాజ్యాంగం అటువంటి అభాగ్యగతులను సామాజిక ప్రధాన స్రవంతిలో భాగస్వాములుగా చేసింది. చట్టసభలలోనూ, ప్రభుత్వోద్యోగాలలోనూ ఆ వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలో ప్రత్యేక అధికరణలను పొందుపరిచారు. సంప్రదాయకంగా శూద్రులనేవారు ఇప్పటికే తమను తాము 'బ్రాహ్మణేతరులు' లేదా క్షత్రియులుగా భావించుకుంటున్నారు. భారత రాజ్యాంగం వారి ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసింది.ఆ వర్గాలలో అత్యంత వెనుకబడిన వారిని 'ఇతర వెనుకబడిన వర్గాలు' (ఓబీసీ)లుగా గుర్తించి వారి అభ్యున్నతికి ప్రత్యేక చట్టబద్ధ సదుపాయాలు కల్పించింది. ఇప్పుడు శూద్రులు, అస్పృశ్యులు, ఆదివాసులు అనే నిమ్న సామాజిక వర్గాలు లేవు. ఉన్నవల్లా ఓబీసీలు (అధికరణ 340), షెడ్యూల్డ్ క్యాస్ట్స్ (341), షెడ్యూల్డ్ ట్రైబ్స్ (342) మాత్రమే. వలసపాలనా కాలంలో నేరస్థ తెగలుగా పరిగణన పొందినవారు స్వతంత్ర భారతదేశంలో సంచారజాతులు గానూ, విముక్త తెగలు గానూ గుర్తింపు పొందుతున్నారు. సంప్రదాయం ప్రకారం బ్రాహ్మణులు, క్షత్రియులు కులాలుగా ఉనికిలో ఉన్నా శూద్రులు అనేది రాజ్యాంగవిరుద్ధ వర్గం. వారందరూ ప్రభుత్వ రికార్డులలో లేరు. ఎటువంటి ప్రత్యేక సదుపాయాలను కోరే హక్కులేదు. రాజ్యాంగసభలో సమగ్ర చర్చల అనంతరం భారత్‌ను ఒక పరిణామాత్మక, శ్రేణీకృత రీతిలో ఒక జాతిగా రూపొందించాలని రాజ్యాంగ నిర్మాతలు నిర్ణయించారు. ఇప్పుడు రిజర్వేషన్లతో స్థిమితపడిన కులబృందాలు భారత్‌ను ఒక జాతిగా రూపొందించే కర్తవ్యాన్ని, పూర్తి స్థాయి ప్రజాస్వామ్యాన్ని సాధించే బాధ్యతను విస్మరిస్తున్నాయి. ఆ కర్తవ్యాన్ని, బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించినప్పుడు మాత్రమే జాతి జీవనంలో పరిపూర్ణ ప్రజాస్వామ్యం నెలకొనగలదు. ఆస్తి హక్కులను రక్షించడం, పేదరికాన్ని నిర్మూలించడం, నిర్బంధ విద్యను అమలుపరచడం, ప్రజారోగ్యాన్ని కాపాడడం, సహజవనరులపై సమాన హక్కులు కల్పించడం మొదలైన బాధ్యతలను రాజ్యవ్యవస్థ సక్రమంగా నిర్వహించేలా చేయడమే ప్రజాస్వామ్య ప్రాథమిక లక్ష్యం. ఆ అంశాలన్నీ ఆదేశిక సూత్రాలలో మాత్రమే పొందుపరచడం జరిగింది. ప్రజాస్వామిక పాలన– ఆదాయ అసమానతలను తగ్గించాలిబీ జీవనోపాధిని కల్పించాలిబీ పౌరుల విద్యా వైద్యాలకు పూచీ పడాలిబీ నిరుద్యోగులకు జీవనభృతి కల్పించాలిబీ వృద్ధులు, అనారోగ్య పీడితులను ఆదుకోవాలిబీ 14 ఏళ్ళ వయస్సు వరకు బాలలు అందరికీ నిర్బంధ విద్య నివ్వాలిబీ మాదకద్రవ్యాలపై నిషేధం విధించాలిబీ వ్యవసాయం, పశుగణాభివృద్ధిని ఆధునిక పద్ధతులలో నిర్వహించాలిబీ పర్యావరణాన్ని, వన్యప్రాణులను సంరక్షించాలి... వీటన్నిటినీ వివిధ అధికరణల రూపేణా ఆదేశిక సూత్రాలలో పొందురిచారు. ఎస్సీలు, ఎస్టీలతో పాటు ఇతర బలహీన వర్గాల వారికి వీటన్నిటినీ సమకూర్చాలని అధికరణ 46 పేర్కొంది. ప్రభుత్వ విధానాలకు మార్గదర్శక సూత్రాలు అయిన ఆదేశిక సూత్రాలు జాతి రాజకీయ ఎజెండా కాలేదు! అవి ప్రభుత్వ విధానాల అంతిమ లక్ష్యాలుగా మాత్రమే ఉన్నాయి గానీ, తక్షణ లక్ష్యాలుగా లేవు. అమలుపరచడం కష్టసాధ్యమవడమే అందుకు కారణమనేది ఒక వాస్తవం. అంతిమ లక్ష్యాలను సమగ్రంగా అమలు రిచినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సమున్నతమవుతుంది. అందరూ అనుకుంటున్నట్టుగా ఎన్నికలు నిర్వహించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రజాస్వామ్యమే కాదు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఏడు దశాబ్దాల కాలంలో ఆదేశిక సూత్రాలను అమలుపరచడంపై ఏ ప్రభుత్వమూ తగు శ్రద్ధ చూపలేదు. ఇదే పరిస్థితి ఇప్పుడూ కొనసాగుతోంది. ప్రజాస్వామిక అధికారాలు సంప్రదాయకంగా ప్రాబల్య కులాలకు హస్తగతమయ్యాయే గానీ సమానావకాశాలకు ఆరాటపడుతున్న సామాజిక వర్గాలకు దక్కలేదు. కనుకనే సంబంధిత వర్గాలు, వ్యక్తులు కులాన్ని ప్రజాస్వామిక చర్చలోకి తీసుకువస్తున్నాయి. ఈ వర్గాల వారిని ఇతర కులాల వారితో సమానంగా అభివృద్ధిపరచి జాతి ప్రధానస్రవంతిలో సంపూర్ణ భాగస్వాములను చేసేందుకే అధికరణలు 340, 341, 342ను ఉద్దేశించారు. భారత జాతీయోద్యమం కేవలం స్వాతంత్ర్యోద్యమం మాత్రమేకాదు, ఈ సువిశాల దేశ ప్రజలు అందరినీ ఒక 'జాతి'గా రూపొందించడమే కర్తవ్యంగా సాగింది. భారతదేశం తనను తాను ఒక జాతిగా నిర్మించుకునే కర్తవ్యం ఇంకా మిగిలే ఉంది.

# ఎయి'డెడ్' బెదిరింపు

మొన్న అనంతపురంలో, నిన్న కాకినాడలో ఎయిడెడ్ విద్యార్థులపై ఖాకీలు ప్రదర్శించిన కర్కశత్వం రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. తమ భవిష్యత్తు ఏం కానుందోనన్న భయాందోళనలతో విద్యార్థులుంటే, ఏమీ పట్టనట్టు ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వానికి అప్పగించాలా? స్వయంగానే నడుపుకోవాలా? లేదా మూసేసుకోవాలా? అనేది యాజమాన్యాల ఇష్టమని, ఇందులో బలవంతమేమీ లేదని కలెక్టర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ఘాటించడం విద్యా వ్యవస్థను మోసగించడమే తప్ప మరొకటి కాదు. రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాసంస్థలకు సంబంధించిన అసలు సమస్యలను పాలకులు కావాలనే కప్పిపెడుతున్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లు ఇదేమీ యాజమాన్యాలకు, ఎయిడెడ్ ఉద్యోగులకు మాత్రమే పరిమితమైన అంశం కాదు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో, వేలాది మంది అన్ ఎయిడెడ్ ఉద్యోగులు, ఇతర సిబ్బంది జీవితాలతో ముడిపడిన అంశం. ఈ వాస్తవాన్ని దాచి కొన్ని ఎయిడెడ్ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు లేవని, విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందనీ, బోధనా సిబ్బంది నియామకాలు లేవన్న సాకులతో మొత్తం ఎయిడెడ్ విద్యా వ్యవస్థకే సమాధి కట్టడం దుర్మార్గం. ఎయిడెడ్ నియామకాలను కుదిస్తూ వచ్చిందంటూ గత ప్రభుత్వ తీరును తప్పుబడుతూనే ఇప్పుడు మొత్తానికే నిధులు నిలిపేస్తామనడం బెదిరింపు కాకపోతే మరేంటి? ఎయిడెడ్ విద్యా వ్యవస్థ పాలిట ఇది యమపాశం కాదా? దేశంలో ప్రజలందరూ చదువుకొన్నప్పుడే పురోగతి సాధ్యం అన్న బలమైన అభిప్రాయానికి బీజాలు జాతీయోద్యమానికి పూర్వమే పడ్డాయి. ఆ క్రమంలోనే దేశంలో విద్యాలయాల స్థాపన ఒక ఉద్యమంగా సాగింది. జ్యోతిబా ఫూలే వంటి వారి కృషి చిరస్మరణీయం. రాష్ట్రంలో కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు వంటి సంఘ సంస్కర్తలు, క్రైస్తవ మిషనరీలు, టిటిడి వంటి ధార్మిక సంస్థలు, విజయనగరం, బొబ్బిలి లాంటి చోట్ల దాతృత్వ స్వభావం కలిగిన రాజులు, భూస్వాములు, స్వచ్ఛంద సంస్థలు సేవాతత్పరతతో విద్యాలయాలు నెలకొల్పారు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వాలు ఈ సంస్థలను ఆర్థికంగా ఆదుకోవడం తమ బాధ్యతగా స్వీకరించాయి. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఈ విద్యాలయాలకు అనుబంధంగా గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, పరిశోధనా కేంద్రాలను, పుస్తకాలను, విద్యావసర సామగ్రిని ప్రభుత్వమే సమకూర్చింది. ఇప్పుడు యాజమాన్యాల ఇష్టానికి వదిలేస్తే ప్రజల ధనంతో పోగైన ఈ సంపదకు జవాబుదారీ ఎవరు? ప్రభుత్వానికి కనీసం ఈ మాత్రం సోయి వుండాలి కదా. అమ్మ ఒడి, విద్యా కానుక వంటివి ఇవ్వకపోయినా పర్లేదు కానీ మా బడిని మాకు లేకుండా చేయవద్దు అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ విద్యా సంస్థల పరిరక్షణ ఆందోళనల్లో పాల్గొన్న చిన్నారులు విన్నవిస్తున్న తీరు చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగకపోవడం సిగ్గుచేటు. నూతన ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్న 1990 తర్వాత విద్యా వ్యవస్థ ప్రయివేటీకరణ కూడా జోరందుకుంది. విద్యాబోధనను సామాజిక బాధ్యత కాకుండా వ్యాపార సరుకుగా మార్చేశారు. 1999లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నేతృత్వం లోని టిడిపి ప్రభుత్వం ఎయిడెడ్ పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలనే ప్రతిపాదనను తిరస్కరించింది. ప్రభుత్వ సాయాన్ని అంతకంతకూ కుదించుకుంటూ వచ్చింది. ఈ చర్యలను నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న వై.ఎస్ రాజశేఖరరెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. కాని ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక చంద్రబాబు విధానాలనే అనుసరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రయివేటు విద్యాసంస్థలకు ముట్టజెప్తూ వచ్చారు. ఈ పరిణామాలన్నీ ఇటు ప్రభుత్వ రంగాన్ని, అటు ఎయిడెడ్ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ వచ్చాయి. ఇక్కడ గమ్మత్తైన విషయం ఏమిటంటే గతంలో ఎయిడెడ్ విద్యా సంస్థలకు చంద్రబాబు సాయాన్ని కుదిస్తే రాజశేఖరరెడ్డి వ్యతిరేకించారు. ఆ తర్వాత తానూ ఎయిడెడ్ వ్యవస్థను బలహీనపరుస్తూ వచ్చారు. ఇప్పుడు రాజశేఖరరెడ్డి కుమారుడు జగన్ చంద్రబాబు విధానాన్నే కొనసాగిస్తూ మరో అడుగు ముందుకేస్తే దానిని చంద్రబాబు కుమారుడు లోకేష్ వ్యతిరేకిస్తున్నారు. ఎయిడెడ్ విద్యా సంస్థలను గత టిడిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే ఇప్పటి వైసిపి ప్రభుత్వం పూర్తిగా సమాధి కట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికైనా ఈ నాటకాలకు తెరదింపి ఎయిడెడ్ విద్యాసంస్థలకు సాయాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి. లేదా ప్రభుత్వమే వాటిని స్వాధీనం చేసుకొని నాటి దాతృత్వ మహనీయులు ఆశయాలకు కట్టుబడి విద్యా సంస్థలను కొనసాగించాలి. ఒకవేళ స్వాధీనం చేసుకున్నా ఎయిడెడ్ విద్యాలయాల ఆస్తులను ప్రజావసరాల పేరుతో తిరిగి ప్రయివేటుకు కట్టబెట్టకుండా కచ్చితంగా విద్యా ప్రయోజనాలకే వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అంతేకాని విద్యా సంవత్సరం మధ్యలో విద్యార్థుల భవిష్యత్‌ను, అన్ ఎయిడెడ్ సిబ్బంది జీవితాలను నాశనం చేయరాదు.

## పేద ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం



పొన్నూరు నవంబర్13 ప్రజాపాలన ప్రతినిధి : లాంఛనంగా బీరువా,మిక్సీ,బియ్యం తో పాటు రూ 12 వేలు ఆర్థిక సాయాన్ని చేశారు. ముబారక్ నగర్ కి చెందిన సయ్యద్ బాజీ కుమార్తె పెళ్లికి పొన్నూరు ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ వారు సహకారం అందించి ఆదర్శంగా నిలిచారు అలాగే ఎం ఎం యూత్ పొన్నూరు తరపున రూ 7 వేలు అందించారు. .పవిత్ర మక్కా యాత్రకు వెళితే ఎంత పుణ్యం వస్తుందో పేద ఆడపిల్ల పెళ్లికి సహాయం అందిస్తే అంతే పుణ్యం వస్తుందని పలువురు ముస్లిం ఫ్రంట్ నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో షేక్ మెమన్ భాష, సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## లంకల కలవగుంట చెన్నూరు గ్రామాల్లో కొనకళ్ళ నారాయణ ఎన్నికల ప్రచారం




బంటుమిల్లి పెడన ప్రజా పాలన ప్రతినిధి నవంబర్ 13 మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు పెడన రూరల్ జడ్పిటిసి గా పోటీ చేస్తున్న అర్జ వెంకట నగేష్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు శనివారం లంకల కలవగుంట చెన్నూరు తదితర గ్రామాల్లో చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈనెల 16వ తేదీన జరగబోయే జడ్పిటిసి ఎన్నికల్లో మృదుస్వభావి ఎప్పుడు పిలిస్తే అప్పుడు పలికే అటువంటి మనిషి మంచితనానికి మరో పేరు అర్జ వెంకట నగేష్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని సైకిల్ గుర్తుపై మీ మీ ఓటు ముద్ర అ వేసి నగేష్ కు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు కొనకళ్ల నారాయణరావు ప్రచార వాహనం పై రెండు చేతులెత్తి నమస్కరిస్తూ ఒక్కసారి ఆలోచించి పట్టణం అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీ అభ్యర్థిగా వెంకట నగేష్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు గతంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకుంటూ ఓటు వేయాలన్నారు గత నాలుగు రోజులుగా పెడన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ గ్రామాల్లో ఓటర్లను అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజల స్పందన లభించింది జడ్పిటిసి ఎన్నికల్లో ఎన్ని జిమ్మిక్కులు చేసినా జడ్పిటిసి స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని కాగిత ది మా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి చంద్ర శేఖర్ ర్ చ ల పార్టీ వీర ప్రసాద్ రాష్ట్ర బీసీ మాజీ డైరెక్టర్ బో ల్ల వెంకన్న వాలి శెట్టి వి మీ నేష్ మాజీ ఎంపిటిసి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులు అందజేత: ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు బాషా



చిలకలూరిపేట ( ప్రజా పాలన ) భారతదేశ మూలధనంలో నాలుగం శాతాన్ని తమ దేశానికి తరలించుకుపోయి భారతదేశానికి పేదరికాన్ని మిగిల్చిన బ్రిటిష్ పాలకుల దురాలోచనలు దుష్ట పన్నాగాలు తిప్పికొట్టి నవభారత నిర్మాణానికి పునాదిరాళ్లు వేసిన రాజనీతిజ్ఞులు దార్శనికులు తొలి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని చిలకలూరిపేట భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు షేక్ బాషా అన్నారు. అన్నదాతలకు అండగా నిలవాలని ప్రతి ఎకరా భూమిని సాగులోకి తీసుకురావాలని ప్రణాళికలు రచించి బహుళార్ధ సాధక నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించిన ఘనత పండిట్ జవహర్లాల్ నెహ్రూ గాదేనని అన్నారు. నెహ్రూ ని ఆదర్శంగా తీసుకొని సుపరిపాలన అందించడానికి ప్రయత్నించాలని నేటి పాలకులకు భాషా విజ్ఞప్తి చేశారు. నెహ్రూ జయంతి సందర్భంగా చిలకలూరిపేట పట్టణం లోని భారతరత్న ఇందిరా గాంధీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ఉపాధ్యాయుల ద్వారా బహుమతి ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రజిని కుమారి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో సరస్వతి దేవి విగ్రహానికి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు.వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి. జె మల్లీశ్వరి ద్వితీయ బహుమతి యన్ నితీష్ తృతీయ బహుమతి ఎ మోహన సుష్మ వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి పి కుమార్ ద్వితీయ బహుమతి జె పావని తృతీయ బహుమతి. కె అజయ్ లు గెలుపొందారు. విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు యన్ రజనీకుమారి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థి సంఘ నాయకులు ప్రత్తిపాటి శశి కుమార్ దేవరకొండ కిరణ్ దేవరకొండ అనిల్ కుమార్ టి సాగర్ ఎ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 18న ఛలో విజయవాడ



నందిగామ నవంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి:ము న్సిపల్ ఉద్యోగ, కార్మికులకు, 11వ పిఆర్సి అమలు జీతాల పెంపు సి పి ఎస్ రద్దు, పర్మినెంట్, మరియు బదిలీ కార్మికుల కార్మికులుగా గుర్తింపు కోసం చలో విజయవాడ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్య దర్శి కె గోపాల్ మాట్లాడుతూమున్సిపల్ రంగంలో ప ర్మినెంట్ ఉద్యోగులు, కార్మికులు పెన్షనర్ల ,తోపాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పనిచేస్తున్న ,పారిశుద్ధ్య, ఇంజ నీరింగ్ ,ఎం ఎన్ ఆర్ స్కూల్ స్వీపర్స్ కు 11వ పిఆర్సి ప్రకారం వేతనాల పెంపు సిపిఎస్ రద్దు కోసం వేల తర బడి ఎదురు చూడాల్సి వస్తుంది ప్రభుత్వం రేపు అది గో మాకు 11 వ పిఆర్సిఇస్తామంటూ ప్రభుత్వం ప్ర చారం చేస్తున్న తప్పు ప్రకటించలేదు కాంట్రాక్ట్ ఔట్ సో ర్సింగ్ ఉద్యోగులకు పర్మినెంట్ చేస్తామని సమాన ప నికి సమాన వేతనం చెల్లిస్తామని ఇచ్చిన హామీలు వై ఎస్ఆర్ సిపి ప్రభుత్వం నెరవేర్చలేదు ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 18న జరుపు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని నందిగామ మున్సిపల్ పా రిశుద్ధ్యం ఇంజనీరింగ్ విభాగం కార్మికులు జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వ ర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్ సైదా మాణి క్యం ప్రసాదు బేబీ శీను పిచ్చయ్య కార్మికులు పాల్గొ న్నారు.

## ఎంపీటీసీ ఎన్నికలకు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎడిసిపి ఎం ఆర్ కె రాజు



గన్నవరం నవంబర్13 ప్రజా పాలన : చిన్న అవుటపల్లి ఎం పి టి సి సిగ్నంట్ కు జరుగబోవు ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణలో భాగంగా ఏ డి సి పి ఈస్ట్ జోన్ ఎం ఆర్ కె రాజు ఏసిపి ఈస్ట్ డివిజన్ విజయ్ పాల్ పాల్ చిన్న అవుటపల్లి మరియు అల్లాపురం గ్రామాలలోని బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది. ఆయా గ్రామాలలో పికెట్ల లోను చెక్ పోస్టులలో గల సిబ్బందితో సంభాషించి వారికి తగు సూచనలు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో గల ఇళ్లలో నివసించే వారి వివరాలు సేకరించాలని పోలింగ్ తేదీన బయటి వ్యక్తులను సదరు ఇండ్లలోనికి అనుమతించరాదని పోలింగ్ కేంద్రాలకు వంద అడుగుల దూరం మార్కింగ్ విధిగా వేయాలని అభ్యర్థులు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసే ప్రక్రియ ఈ వంద అడుగుల దూరానికి అవతల మాత్రమే ఉండాలని ఇరువర్గాలు విడివిడిగా ఒకరికొకరు సంబంధం లేకుండా ఉండే విధంగా వారి కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సదరు కౌంటర్ల వద్ద ఎక్కువమంది గుమిగూడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అభ్యర్థులు ఓటర్లు కోవిడ్ నిబంధనలు విధిగా పాటించాలని. ఓటర్లను మభ్యపెట్టడం భయపెట్టుట ప్రలోభ పెట్టుట చేయరాదని , స్నేహ పూర్వకమైన వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగటానికి శాంతి భద్రతలు పరిరక్షించడానికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సి ఐ కోమాకుల శివాజీ ఎస్సై రమేష్ బాబు ఆత్కూరు ఎస్సై కిషోర్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నరసాపురం, నవంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : అల్పపీడన ప్రభావంతో గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న కౌలు రైతులు, పేద రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం డెల్టా జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేసారు. శనివారం ఆయన జిల్లాలో ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని మొగల్తూరు, పాలకంమ్మ చెరువు, శేరేపాలెం, కొప్పర్రు, లికితపూడి, రుస్తుంబాద గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ. వరిపంట ఈనిక దశలో ఉండటంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని అన్ని మండలాల్లోనూ అనేక ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో పసిరి పంట దెబ్బతిందని అన్నారు. పంట పాలు తోడుకునే సమయంలో పడిపోవటంతో నష్టం తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుభరోసా కేంద్రాల ద్వారా పంట నష్టపరిహారం కౌలు రైతుల పేరున నమోదుచేసి ఎకరాకు ఇరవై వేలరూపాయలు నష్టపరిహారంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ పర్యటనలో కౌలు రైతులు మేకా డేవిడ్ రాజు, మేకా దానియేలు, అనసూరి సత్యనారాయణ, గొల్లపల్లి బెనర్జి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాల ద్వారానే ధాన్యం సేకరణ: తహశీల్దార్ వి.రాజకుమారి



కంచికచర్ల నవంబర్13 ప్రజాపాలన ప్రతినిధి: మండ ల పరిధిలో ఖరీఫ్ ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారానే పారదర్శకంగా సేకరించేందుకు అన్ని ఏర్పా ట్లు చేస్తున్నామని తహశీల్దార్ వి.రాజకుమారిఅన్నా రుమండల పరిషత్ మీటింగ్ హాల్, కంచికచర్ల మండ లములో ధాన్యం సేకరణపై గ్రామ రెవెన్యూ అధికారు లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మార్కెటింగ్ అ ధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ హెల్పర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సం దర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతుభరోసా కేం ద్రాల ద్వారానే ధాన్యం సేకరించే నూతన పద్ధతికి రా ష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ-క్రాప్లో న మోదు చేసుకొన్న రైతుల నుంచే ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. క్వింటాలు ఏ గ్రేడ్ రకానికి 1960 రూ పాయలు, కామన్ వెరైటీకి 1940 రూపాయలు ప్రభు త్వం చెల్లిస్తుందన్నారు.తేమశాతం 17 శాతం లోపు ఉండాలని, అలాగే రంగుమారిన, నష్టం వాటిల్లిన ధా న్యం 5 శాతానికి మించకూడదని స్పష్టం చేశారు. ధా న్యం విక్రయించే రైతు ఈ క్రాప్ లో నమోదు చేసుకు న్న వివరాలను రైతుభరోసా కేంద్రాల్లో ఉన్న గ్రామ వ్య వసాయ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లకు తెలపాల న్నారు. రైతు పండించిన పొలానికి వెళ్లి తేమశాతాన్ని గుర్తించి నమోదు చేయాలన్నారు.ఆ తరువాత సం చులు, వాహనం సిద్ధం చేసుకొని రైతు పొలం నుంచే ధాన్యం మిల్లుకు పంపాలన్నారు. 40 కేజీల బస్తా నిం పే హమాలీలకు పది రూపాయల చొప్పున మొత్తం ప్రభుత్వం చెల్లిస్తామన్నారు.బస్తాను నింపి సంచిని కు ట్టి వాహనంలోకి నింపేందుకే ప్రభుత్వం ఈ ధరను ఇ స్తుందన్నారు.రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే తొ లిసారిగా భరిస్తుందని చెప్పారు. ధాన్యం సేకరణకుఅ వసరమైన సంచులను ఆర్ బికె కేంద్రాలలో అందు బాటులో ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ రెంటపల్లి సురేష్, అ సిస్టెంట్ మేనేజర్ సివిల్ సప్లైస్ వరలక్ష్మి, ఏ.ఎమ్.సి సెక్రెటరీ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నా రు.

## జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు పల్లెం ప్రసాద్

ఏలూరు,నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు ఆంధ్ర ప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ అరుణ్ కుమార్ ని ఎమ్మెల్సీగా నియమించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతఅభినందనలు తెలియజేసిన పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు కొల్లేరు నాయకులు పల్లెంప్రసాద్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## నాటుసారా స్థావరాలపై సెబ్ దాడులు...



బిట్రగుంట నవంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి :నెల్లూరు జిల్లా బోగోలు మండలం కప్పారాళ్ల తిప్ప గ్రామం లో నెల్లూర్ సెబీ అసిస్టెంట్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ పర్యవేక్షణ లో నాటు సారా స్థావరాల ఇళ్ళ పై మెరుపు దాడి,కావలి స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ కే శ్రీనివాస రావు ఆధ్వర్యం లో దాడులు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన చిత్తూరు ప్రసాద్.సముద్రాల దుర్గా రావు,గొగుల సమ్యూల్ వారి ఇళ్లలో నాటు సారాయి తయారు చేస్తుండగా 50 లీటర్ల సారాయి స్వాధీనం 1000 లీటర్ల బెల్లం వూట ధ్వంసం పరారీ లో పైన పేర్కొన్న సారా తయారీ దారులు పై ముగ్గురి పై కేసు నమోదు త్వరలో అరెస్ట్ చేస్తాము అని సెబీ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## నూతనంగా నిర్మించిన ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల నవంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి:కంచిక చర్ల మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చ్ (ప్రార్థనా మందిరం) ను శనివారం దై వ సేవకులతో కలిసి శాసనసభ్యుడు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు యేసు జీవితం స్ఫూర్తిదాయకమని ,ఆయన చూపిన బాటలో నడు చుకోవాలని సూచించారు ,ప్రతి ఒక్కరూ పేదలకు త మ వంతు సహాయం అందిస్తూ వారి ఉన్నతికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రార్థన మం దిరం సంఘ సభ్యులు ,దైవ సేవకులు ,స్థానిక వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొ న్నారు.

## సమీర్ శర్మకు స్వాగతం పలికిన అధికారులు



తిరుపతి ,ప్రజాపాలన నవంబర్ 13 : ఈనెల 14 న తిరుపతి తాజ్ హెూటల్ నందు జరగనున్న 29 వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేం దుకు జిల్లా కు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సమీర్ శర్మ గారికి జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం లో సాదర స్వాగతం పలికారు.సి ఎస్ తో పాటు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గౌతమ్ సవాంగ్ కి అనంతపురం డిఐజి క్రాంతి రాణా టాటా, తిరుపతి అర్బన్ ఎస్పీ వెంకట అప్పల నాయుడు స్వాగతం పలికారు.రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి కి సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్స్ స్వర్ణలత ,జాయింట్ డైరెక్టర్ కస్తూరి తేళ్ల, చిత్తూరు డిడి లీలావతి సంబంధింత అధి కారులు స్వాగతం పలికారు.వీరితో పాటు రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ లక్ష్మీ గారు విచ్చేశారు.

## ఎ పి యు డబ్ల్యూ జె ,డా. మోహన్ డయాబెటిక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




గుంటూరు,నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: నగర ఎ పి యు డబ్ల్యూ జె ,డా. మోహన్ డయాబెటిక్ సెంటర్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంప్ ని మేనేజర్ పి నరేష్..డా చందన విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతి రావు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శివ యేచూరి,నగర కమిటీ అధ్యక్ష,కార్యదర్శి లు కిరణ్,ఫణి లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నేతలు, జర్నలిస్టుల నేతలు పాల్గొన్నారు.

# వైసీపీలో భారతి కీలకం కాబోతున్నారా..?

ప్రజాపాలన (పల్నాడు ప్రతినిధి) : వచ్చే ఎన్నికలు వైసీపీకి కీలకం. ముఖ్యంగా జగన్ ఈసారి గెలిచి తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో లేకుండా చేయాలని భావిస్తున్నారు. టీడీపీ టార్గెట్ గానే జగన్ అడుగులు పడుతున్నాయి. అయితే ఈసారి ఎన్నికల్లో జగన్ ఒక్కరే ప్రచార బాధ్యతలను తీసుకోవాల్సి ఉంటుంది. జగన్ కు అంతకు మించి అవకాశం లేదు. వైసీపీలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి జనంలోకి వెళ్లగలిగిన నేత జగన్ ఒక్కరే కన్పిస్తున్నారు.



**గత ఎన్నికల్లో..**

గత ఎన్నికలు ఇందుకు భిన్నం. జగన్ దాదాపు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. ఈసారి అధికారంలో ఉండటంతో అది సాధ్యం కాదు. బస్సు యాత్ర వంటివి మాత్రమే చేయాల్సి ఉంటుంది. 175 నియోజకవర్గాల్లోనూ పర్యటించాల్సి ఉంటుంది. ఇక గత ఎన్నికల్లో జగన్ కు అండగా చెల్లెలు షర్మిల, తల్లి విజయమ్మ ఉన్నారు. వారు ఎన్నికల ప్రచార బాధ్యతను తమ భుజానికెత్తుకున్నారు. ప్రధానంగా షర్మిల రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాల్లో ప్రచారం చేసి అన్నకు అండగా నిలిచారు

**ఈసారి ఆ అవకాశం..**

కానీ ఈసారి షర్మిల కూడా జగన్ కు మద్దతు తెలిపే అవకాశం లేదు. విజయమ్మ కూడా అనుమానమే. రెండు, మూడు సభలు తప్పించి అంతకు మించి ఆవె పాల్గొనకపోవచ్చంటున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తన సతీమణి భారతిని రాజకీయంగా ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటి వరకూ భారతి పారిశ్రామికవేత్త, గృహిణిగానే బాధ్యతలను నిర్వర్తించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆమె తాడేపల్లిలోనే ఉంటూ జగన్ బాగోగులు చూసుకుంటున్నారు.

**ప్రచారానికి భారతి..**

భారతి జగన్ కు మద్దతుగా గత ఎన్నికల్లో పులివెందుల్లో ఇంటింటి ప్రచారం చేశారు కాని, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించలేదు. అయితే ఈసారి భారతిని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించాలని జగన్ నిర్ణయించారని తెలిసింది. ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు భారతి ప్రచారం ఉపయోగపడుతుందన్న అంచనాలో ఉన్నారు. భారతి ఇంతవరకూ పబ్లిక్ మీటింగ్ లో పాల్గొనలేదు. దీనిపై శిక్షణ కూడా తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద వచ్చే ఎన్నికలకు భారతి వైసీపీలో కీలకం కాబోతున్నారు.

# అమ్మ బాగున్నారా.. గుర్తుంచుకోండి ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యండి..!

బంటుమిల్లి (పెడన)నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 16వ తేదీన జరగబోయే పెడన రూరల్ జడ్పిటిసి ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడిసేవ లక్ష్మి రానివిజయాన్ని కాంక్షిస్తూ పెడన శాసనసభ్యులు జోగి రమేష్ శనివారం పెడన వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు రూరల్ గ్రామాలు నందమూరు కాకర్లమూడి దేవరపల్లి కాకర్లమూడి అచ్చయ్య పాలెం మడక బల్లిపర్రు పెనుబల్లి దేవరపల్లి జింజర్ కు దూరు పూ లపాడు చోడవరం తదితర గ్రామాల్లో చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు రాష్ట్రం లో బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలన్నీ అందిస్తున్నాం ని ఆయన అన్నారు పెడన పట్టణం అభివృద్ధి కావాలంటే మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని అందుకు వైసీపీ అభ్యర్థిగా కీర్తిశేషులు గుడిసేవ రమేష్ భార్య గుడిసేవ లక్ష్మి రాణి నీ అభ్యర్థిగా నిలబెట్టాఅన్నారు మంచి వ్యక్తి మృదుస్వభావి ప్రజా సమస్యల పట్ల ఎప్పుడు పరిష్కరించే వ్యక్తి గుడి సేవ రమేష్ అని ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆయన సతీమణి లక్ష్మి రాణి పోటీ చేస్తుందని సీలింగ్ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు పంచాయతీ నుండి పార్లమెంటు వరకు రాష్ట్రంలో ఎక్కడ చూసినా వైసిపి గాలి వీస్తుందని జరగబోయే పంచాయితీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో కూడా వైసిపి పార్టీ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే జోగి ధీమా వ్యక్తం చేశారు పెడన రూరల్ లో ఉన్న అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేస్తుండడంతో వైసీపీకి స్పందన లభించింది తప్పనిసరిగా అభ్యర్థి లక్ష్మీ రాణి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్రెడ్డికి కానుకగా ఇస్తామన్నా మనీ ఆయన అన్నారు బంటుమిల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గూడూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు వెలివెల చిన్నబాబు సంఘ మధుసూదన్రావు ఒకవైపు పెడన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కృత్తివెన్ను మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రాజులపాటి అచ్యుతరావు కు నా సాని గరుడ ప్రసాద్ మరోవైపు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని రెండు చేతులెత్తి నమస్కరిస్తూ ఓటర్లను



అభ్యర్థిస్తున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల జోస్నా రాణీ గంగయ్య నాలుగు మండలాల వైసీపీ మండల పార్టీ కన్వీనర్లు బండారు మల్లి కొండవీటి నాగబాబు మల్లి శెట్టి రాజబాబు తలుపుల వెంకట చలపతి రావు వై దాని వెంకట రాజు జడ్పిటిసి మైల రత్నకుమారి మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి నాయుడు రామానాయుడు కొల్లాటి గంగాధరరావు వైస్ చైర్మన్ పాలడుగుల బాబురావు మండల పరిషత్ వైస్ ఎంపీపీ లు ఆస్పత్రి చైర్మన్లు ఆర్బీ కె కె కె చైర్మన్ ఎంపిటిసిలు సర్పంచ్లు సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు డొక్కు మాల ఆనంద్ ఎరగని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు భయపడేలా తయారైన గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్..

గుంటూరు, ప్రజాపాలన(క్రైమ్ బ్యూరో): ఆరోగ్య సమస్య వస్తే పేద ప్రజలు రాష్ట్ర నలుమూలల నుండి గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్కు వెళ్తారు. ప్రాణాలు నిలబెట్టే దేవాలయంగా దానిని భావిస్తారు. ఆంధ్రప్రదేశ్లోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్కు ప్రత్యేక స్థానముంది. నిత్యం వేలాది మంది రోగులు ఇక్కడకు చికిత్స కోసం వచ్చి వెళ్తుంటారు. వైద్య సదుపాయాల మాట ఎలా ఉన్నా నిత్యం వివాదాలకు ఈ ఆస్పత్రి కేంద్ర బిందువవుతోంది. ఈసీజీ కోసం వచ్చిన ఓ యువతి పట్ల..టెక్నీషియన్ అసభ్యంగా ప్రవర్తించడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే..ఇటీవల పాత గుంటూరుకు చెందిన ఓ యువతికి ఛాతీలో నొప్పి రావడంతో తల్లిదండ్రులు జీజీహెచ్ కు తీసుకెళ్లారు. డాక్టర్ సూచన మేరకు ఈసీజీ తీయించేందుకు ల్యాబ్ కు వెళ్లారు. అక్కడ టెక్నీషియన్ గా హరీష్ అనే యువకుడు ఉన్నాడు. యువతి తల్లిదండ్రులను బయటకు




పంపిన హరీష్.. ఈసీజీ తీయాలంటే దుస్తులు విప్పాలని యువతికి సూచించాడు. ఆమె అందుకు నిరాకరించింది దుస్తులు తీయకుంటే రిపోర్ట్స్ సరిగా రావని ఇష్టం లేకుంటే వెళ్లిపోవాలని గద్దించాడు. దీంతో చేసేది లేక ఆమె దుస్తులు విప్పింది. యువతి సిగ్గుతో కళ్లు మూసుకోగా..బల్లపై పడుకోమని చెప్పి మెబైల్ లో ఫోటోలు తీశాడు. ఇంతలో కళ్లు తెరిచిన బాధితురాలు ఒక్కసారిగా కేకలు వేస్తూ దుస్తులు వేసుకొని బయటకు వెళ్లింది. జరిగిన విషయాన్ని తండ్రికి చెప్పడంతో హరీష్ ను నిలదీశాడు. ఐతే తాను ఏ తప్పూ చేయ లేదని బుకాయించాడు. దీంతో బాధితురాలి తండ్రి జీజీహెచ్ ఔట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారించగా విస్తుపోయే నిజాలు తెలిశాయి. అసలు హరీష్ ఈసీజీ టెక్నీషియన్ కాదని.. సంబంధం లేని వ్యక్తులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ఈసీజీ స్పెషలిస్ట్ శంకర్ ఫీవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అతడి స్థానంలో ట్రైనింగ్ లో ఉన్న విద్యార్థికి బాధ్యతలు అప్పజెప్పారు. ఐతే అతడు కూడా విధుల్లోకి రాకపోగా హరీష్ ను తీసుకొచ్చి ఈసీజీ తీయిస్తున్నాడు. హరీష్ ఈ యువతి పట్లేనా లేక ఇంకా ఎవరితోనైనా ఇలా ప్రవర్తించాడా అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. తాజా ఘటన జీజీహెచ్ లో నిర్లక్ష్యం రాజ్యమేలు తోందన డానికి నిదర్శనంగా మారింది. ఆస్పత్రిలో ఎవరు విధుల్లో ఉన్నారు ఎవరు లేరని గుర్తించటానికి ఆర్ఎంఓ, సీఎంఓ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,ఏడీ ఇలా ఎంతో మంది అధికారులు నిత్యం రౌండ్స్ వేస్తూ పరిశీలించాల్సి ఉంది. కానీ అలాంటివేమీ జరగడం లేదని తాజా ఘటనతో తెలుస్తోంది. ఇటీవలే ఓ పసికందును ఆస్పత్రిలో పని చేసేవాళ్లే కిడ్నాప్ చేశారు. తాజాగా యువతి పట్ల అసభ్య ప్రవర్తన వెలుగులోకి వచ్చింది. ఐతే ఆస్పత్రిలో ఇలాంటి ఘటనలు సర్వసాధారణమని కిందిస్థాయి ఉద్యోగులంటున్నారు. కొందరు ఉద్యోగులు తమ వ్యక్తిగత పనుల కోసం విధులకు డుమ్మా కొట్టి ఇతరులను విధుల్లోకి పంపుతున్న ట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ఎంతో సుదూర ప్రాంతాల నుండి, రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న పేద ప్రజల దగ్గర నుండి సెక్యూరిటీ వారు ఇతర సిబ్బంది మామూళ్లు వసూలు చేస్తూ వారి యొక్క పేదరికంతో వారి సమస్యలతో చెలగాటమాడుతూ మరింత క్షోభకు గురిచేస్తున్నారు. అటువంటి సిబ్బందిని తక్షణమే తొలగించాలి. ఈ సమస్యకు పరిష్కారంగా ఈ హాస్పిటల్ లో పని చేస్తున్న ఉద్యోగులకు, ఉన్నతాధికారులకు మరియు డాక్టర్లకు స్వయంగా ముఖ్యమంత్రి స్పందించి తప్పుచేసిన వారు ఎంతటి వారైనా వారి వెనుక ఎంతటి వారు ఉన్నా ఖచ్చితంగా వారికి శిక్షలు పడతాయి అనే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటూ ఎప్పుడైతే సమస్య, సంఘటన తలెత్తిన అదే రోజు సంబంధిత నిర్లక్ష్య అధికారికి ఘటనకు బాధ్యుడైన ఉద్యోగికి దానికి బాధ్యులైన వారందరికీ కూడా శిక్షపడేలాగా మరియు వారి యొక్క ఉద్యోగం నుండి వారిని శాశ్వతంగా తొలగించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకుని ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన పేద ప్రజలు కోరుకుంటున్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డి చట్టసభల్లో నాయిబ్రాహ్మణులను కూర్చో పెడతానని మోసం చేశారు

చిలకలూరిపేట: (ప్రజా పాలన ప్రతినిధి) నాయీ బ్రాహ్మణులకు చట్టసభల్లో కూర్చో పెడతానని చెప్పి తీవ్ర నిరాశ పరచడమే కాకుండా మా జాతి ప్రజలను మోసం చేశారని ప్రతిపక్ష కోస్తాంధ్ర నంద యువసేన అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నాయకుడిగా ఉన్న వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం వద్ద బీ.సీల సమస్యల గురించి తెలుసుకోవడానికి బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని,అప్పుడు నందా యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఇంటూరి బాబ్జీ నంద వలు సమస్యల మీద ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి కి విన్నవించడం జరిగిందన్నారు.నాటి నుండి నేటి వరకు (నాయి బ్రాహ్మణ) మంగలి,తో అనేకులు వివక్షకు గురవుతున్నారని, అలాగే తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటినుంచి ఉచిత విద్యుత్ పథకం మేనిఫెస్టోలో పెట్టడం తప్పితే అమలు పరచలేదని, అలాగే రాజశేఖర్ రెడ్డి అమలు చేయలేకపోయారని, హిందూ దేవాలయాల్లో మా వారు భజంత్రీలు



గా, క్షురకులు గా ఎప్పటి నుండో పని చేయడం జరుగుతుందని, భగవంతుని మేలుకొలిపే దగ్గర నుండి పవళింపు సేవ వరకు మా నాయి బ్రాహ్మణులు గుళ్ళల్లో ఉంటారని అక్కడ పనిచేసే పురోహితులు దగ్గర నుండి,గుమస్తాల వరకు ప్రభుత్వ ఉద్యోగులుగా చలామణి అవుతున్నారు.కానీ సామాజిక వర్గీయులు ఎటువంటి ఉద్యోగాలు పొందలేదని,కనీసం మా వారికి చట్టబద్ధత కల్పించాలని నాగేశ్వరరావు అన్నారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చి సంవత్సరాల గడుస్తున్నా మాకు మాత్రం స్వాతంత్రం రాలేదని, చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఏ ప్రభుత్వాలు కనిపించలేదని ఇంటూరి బాబ్జీ నంద అన్నారని తెలిపారు.మన అందరి ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే అయితే ఇప్పటికిప్పుడు మాట ఇవ్వలేను కానీ ఎమ్మెల్సీ ఇచ్చి చట్టసభల్లో కూర్చో పెడతానని మాటిచ్చారు, స్మార్ట్ సెలూన్ లు గ్రామస్థాయి నుండిఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటామన్నారు.ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాల కావస్తున్న నాయి బ్రాహ్మణులకు చట్టసభల్లో కూర్చోబెట్టేందుకు ఇంకా మనసు రాలేదా...అని నాగేశ్వరావు పలు ప్రశ్నలు సంధించారు. నాయి బ్రాహ్మణ సమస్యలపై పోరాడుతున్న ఇంటూరి బాబ్జి నంద కు ఖచ్చితంగా ఎమ్మెల్సీ ఇచ్చి...ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోస్తాంధ్ర నందా యువసేన అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరావు నంద డిమాండ్ చేశారు.



## అడ్డరోడ్డు వద్ద జరిగిన హత్య కేసును ఛేదించిన పోలీసులు

తాడికొండ, ప్రజాపాలన (క్రైమ్ బ్యూరో ) : గుంటూరు జిల్లా రాజధాని ఏరియా తాడికొండ అడ్డరోడ్డు వద్ద ఈ నెల 7వ తేది జరిగిన హత్యకేసును పోలీసులు ఛేధించారు. ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ రాంబాబు విలేఖరుల సమావేశం నిర్వహించారు. గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద నివసిస్తున్న మతి స్థిమితం సరిగా లేని వ్యక్తిని సమీపంలో నివశించే వ్యక్తులే హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా తాడికొండ అడ్డరోడ్డు వద్ద పడవేసినట్లు తెలిపారు. కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. సాక్ష్యాదారాలు లేని కేసును రోజుల వ్యవధిలో ఛేధించిన పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేశారు.

## రేపటి నవ సమాజ నిర్ణేతలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు

**బాలలే దేశానికి వెలకట్టలేని ఆస్తి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

విజయవాడ, నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులన్న భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ



జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తన సందేశంలో తెలిపారు. నెహ్రూ దేశానికి ఓ దశ, దిశను చూపించారని చెప్పారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత నవభారత నిర్మాతగా నెహ్రూ వేసిన పునాదులు భారత్ ను ప్రపంచంలో గొప్పదేశంగా నిలిపిందన్నారు. పిల్లలను జాతి సంపదగా భావించి.. వారి భవితవ్యానికి ఆయన నిరంతరం కృషి చేశారన్నారు. చిన్నారులే దేశం యొక్క నిజమైన బలమని, మనం జీవించే సమాజానికి పునాది అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. అటువంటి చిన్నారులకు మనం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి ఒక్క చదువేనన కనుకనే చిన్నారుల భవిష్యత్తుని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని వెల్లడించారు. రేపటి పౌరుల గురించి బాధ్యతగా ఆలోచిస్తూ జవహర్ లాల్ నెహ్రూ కలలుగన్న సమాజ నిర్మాణానికి సీఎం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వెల్లడించారు. నెహ్రూ ఆశయాల సాధనకు, భావితరాలకు మంచి భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా సమాజంలోని అన్ని వర్గాలు పని చేయాలని పిలుపునిచ్చారు.

## ముమ్మర ప్రచారంలో వైసిపి



జగ్గయ్యపేటనవంబర్13(ప్రజాపాలనప్రతినిధి)జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జ గ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట నుండి ప్రధాన రహదారుల మీదగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 31 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి గెలి పించాలని కోరుతూ శనివారం సాయంత్రం భారీ ర్యా లీతో రోడ్ షో కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ప్రభు త్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉద యభాను,ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మెన్ తన్నీరు.నాగేశ్వరావు,మాజీ మున్సిపల్ చైర్మెన్ ఇం టూరి. చిన్న, చోడవరపు జగదీష్ ఇతర నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గున్నారు.

## కార్మికునికి మృతికి సంతాపం తెలిసిన అర్ టీ యూ

కడప,నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: యార్డ్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న ఓబులేసు రాత్రి గుండెపోటుతో చనిపోవటం చాలా బాధాకరమని రాయలసీమ ట్రేడ్ యూనియన్ (ఆర్ టి యు) అనుబంధ సంఘం మార్కెట్ యార్డ్ హమాలీ అండ్ ఎంప్లాయిన్ నాయకులు సుప్రియ, ఖాసీం, నాయకులు శనివారం చింతకొమ్మదిన్నె లో ఉన్న ఓబులేష్ మృతదేహాన్ని నివాళులర్పించారు అనంతరం వారి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్ తిరుమలేష్, నారాయణ రెడ్డి, సుభాన్, రాజన్న, శంకర్, పెంచలయ్య యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



జగ్గయ్యపేటనవంబర్13(ప్రజాపాలనప్రతినిధి)జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు 13 వ వార్డు లో ని బంగారుపేటకు చెందిన తమ్మిశెట్టి స్వామి, తిరు ప తమ్మ, ఓర్సు నుకమ్మ, ఓర్సు మంగ, ఓర్సు మణికంఠ, సంజయ్ మొత్తం 5 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రా మారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్య పేట శాసనసభ్యులు శ్రీ సామినేని ఉదయభాను సమ క్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ప్రభుత్వ విప్ ఉదయభాను సాదరంగా ఆహ్వానించారు.

## ప్రచారంలో సైకిల్ జోరు



జగ్గయ్యపేట నవంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి:జగ్గ య్యపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని బంగారు కొట్ల సెంటర్ నుం చి ప్రధాన రహదారులలో తెలుగుదేశం పార్టీ బలపరి చిన 31 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను సైకిల్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి గెలి పించాలని కోరుతూ శనివారం సాయంత్రం భారీ ర్యా లీతో రోడ్ షో కార్యక్రమం నిర్వహించిన టీడీపీ జాతీ య కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కా ర్యకర్తలు నాయకులు విరివిగా పాల్గొన్నారు

## ఉపరాష్ట్రపతి ని కలిసిన బీజేపీ శ్రేణులు..



నవంబర్ 12 ప్రజా పాలన ప్రతినిధి :ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు జిల్లా పర్యటన సందర్భంగా నేడు నెల్లూరు జిల్లా స్వర్ణ భారతి ట్రస్ట్ లో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు వచ్చిన ఉపరాష్ట్రపతి ని బోగోలు మండలం బిజెపి మండల కన్వీనర్ పసుపులేటి వెంకటేశ్వర్లు మరియు నుకసాని శ్రీనివాసులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రం లో బిట్రగుంట రైల్వే అభివృద్ధి మరియు బిట్రగుంట కు పూర్వ వైభవం తీసుకు రావాలని అలాగే నిరుద్యోగుల సమస్యలు పై రైల్వేలో వేల ఎకరాల స్థలం తదితర అంశాలు పొందుపరిచి ఉన్నారు. బిట్రగుంట లో ఉన్న వేల ఎకరాల భూములను సరైన పద్ధతి కి ఉపయోగిస్తే నిరుద్యోగ సమస్య కొంతవరకు తీరుతుందని నుకాశాని శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేబ్రోలులో సాయి దివ్యమోటార్స్ హీరో షోరూమ్ వారి ఎక్స్ప్రెస్ సర్వీస్ సెంటర్ ప్రారంభం



పొన్నూరు నవంబర్ 13ప్రజా పాలన ప్రతినిధి చేబ్రోలు మండలంలో సాయి, దివ్య మోటార్స్ హీరో షోరూం ను జోనల్ సర్వీస్ హెడ్ టీ పి.షాజి ప్రారంబించారు.సర్వీస్ వర్క్ షాపును ఏరియా మేనేజర్ ఎం త్యాగ రాజన్, ఏరియా సర్వీస్ మేనేజర్ యస్ గోపాల కృష్ణన్ లు ప్రారంభించారు.స్పేర్స్ స్టోర్ ను సర్వీస్ ఇంజనీర్ యన్ శ్రీకాంత్ ప్రారంభించారు.ఈ సందర్భముగా సాయి దివ్యమోటార్స్ అదినీత నున్నా శ్రీనివాస రావు మాట్లాడుతూ చే బ్రోలు మండల పరిసర గ్రామ ప్రజలకు హీరో సర్వీసులను అందు బాటులోకి తెచ్చేందుకు హీరో ఎక్స్ప్రెస్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు.ఇక్కడ ఫ్రి కూపన్ సర్వీస్ లు , పాత వాహ నాలను తీసుకొని కొత్తవి ఇస్తామన్నారు.ఫైనాన్స్ స దుపాయము కలదు. ఈ అవ కాశమును చేబ్రోలు మండల ప్రజలు సద్వినియోగము చేసుకోగలరని కోరారు. కార్యక్రమములో మండల ఈ ఓ శ్రీనివాస్ ,మెకానిక్స్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి:డాక్టర్ శ్రీనివాస్ నాయక్



పొన్నూరు నవంబర్ 13ప్రజా పాలన ప్రతినిధి :చలికాలంతో పాటు ఇటీవల విస్తారంగా కురుస్తున్న వరిస్థితుల్లో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి.ఇలాంటి రోజుల్లో వాతావరణ మార్పులు సహజ సిద్ధంగా వస్తుంటాయి.ఇలాంటి రోగాలు వాటి నివారణ చర్యలను ప్రభుత్వ ఆయుష్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస నాయక్ తెలిపారు.చలికాలంలో అంటూ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వాతావరణం మార్పు చెందినప్పుడు శరీరంలో మార్పులు జరగవలసి ఉంటుంది.కొన్ని సార్లు ఆహారపు అలవాట్లు మార్పు చేసుకోవాలి.అలాగే గాలి ద్వారా ,నీటి ద్వారా క్రిమి కీటకాల ద్వారా రకరకాల వ్యాధులు వ్యాపి చెందుతాయి.చలికాలంలో జలుబు దగ్గు, ఫ్లూ వంటి లక్షణాలు త్వరగా ఏర్పడుతాయి.ఉదర వ్యాధులు చలికాలంలో ఎక్కువగా కనిపిస్తాయి.ఈ కాలంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి సమతుల్య ఆహారం, వ్యాయామం చాలా అవసరం అన్నారు.వర్షా కాలాల్లో వ్యాధి నిరోధక శక్తి క్షిణించి ఉంటుంది.కావున బయట ఆహారం కంటే ఇంట్లో ఆహారాన్నే తినాలి. వేడి వేడి అన్నం,కూరలు తినడం మంచిది.ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన ఆహారం,చల్లని నీరు త్రాగడం వల్ల కఫము ప్రకోపింప చేసి ఊపిరి తిత్తుల్లో వ్యాధులను పెంచుతాయి.

జలుబు : ఇది వర్షాకాలంలో, చలి కాలంలో అధికంగా సంక్రమిస్తుంది.కావున కాచి చల్లార్చిన నీరు త్రాగాలి.నీటిలో తులసి ఆకులు వేసి త్రాగాలి.అలాగే నీరు తక్కువ ఉన్న కూరగాయలు తినరాదు.

దగ్గు:జలుబు అధికమైనప్పుడు కఫము ఊపిరితిత్తుల్లో చేరితే శరీరం వాటిని బయటకు వంపే ప్రక్రియలో అధికంగా దగ్గు వస్తుంది.వేడి నీరు ఖది రాది వటి,లవంగాది వటి వంటి మందులు వాడుకోవాలి. జలుబు,జ్వరం అధికంగా ఉంటే డాక్టరును సంప్రదించి మందులు వాడుకోవాలి.

డెంగు: ఎరిస్ ఈజిప్టు దోమ పగలు కుడుతుంది. కావున ఆరు బయటకు పూర్తిగా దుస్తులు,బూట్లు వేసుకొని తిరగడం మంచిది.మురుగు కాల్వలు పక్కన ఎక్కువగా ఉండ కూడదు.ఈ వ్యాధి కేసులు ఇటీవల ఎక్కువగా నమోదవుతున్నాయి. తీవ్ర జ్వరం జాయింట్ పెయిన్స్ చర్మం పై దోద్దుర్లు ఉంటే వెంటనే వైద్యశాలకు వెళ్ళాలి

మలేరియా: చలి ఎక్కువగా ఉంటే ఇది దొమకాటు వల్ల వచ్చినది అని గ్రహించాలి. రోజులో కొంత సమయంవే జ్వరం వచ్చి పోతుంటుంది.అందువలన దానిని తేలికగా తీసుకుంటే లివర్ చెడిపోయే ప్రమాదముంది. అలా జరిగితే కామెర్లు వస్తాయి.నివారణకు దోమతెరలు విరివిగా వాడాలి.ఇంటి చుట్టూ మురుగు నీరు నిల్వ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

చికెన్ గున్యా : ఇది కూడా దోమల వల్ల సంక్రమించే వ్యాధి .జ్వరం తగ్గిన కీళ్ల నొప్పులు అధికకాలం బాధ పెడుతోంది.

వైరల్ ఫివర్లు:జలుబు,దగ్గు,తీవ్ర జ్వరం వైరల్ ఫీవర్ ఎక్కువగా 3 రోజులు దాటి ఉంటే వైద్యుల సహాయంతో మందులు వాడాలి.

టైఫాయిడ్ :ఇది నీటి కా లుష్యము వల్ల వచ్చే వ్యాధి.జ్వరం రోజురోజుకు పెరుగుతూ కడుపులో నొప్పి ఉంటుంది..మొదట మాల బద్దకంతో ప్రారంభమై తరువాత నీళ్ల విరేచనాలు అవుతాయి.నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. నివారణకు ఎక్కువ ద్రవాలు తీసుకోవాలి

డయేరియా :నీటి కాలుష్యం వల్ల వస్తుంది.కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలి.డయేరియా వచ్చిన వారు ఓ అర్ ఎస్ తీసుకోవాలి.మందులతో పాటు చికిత్స తీసుకోవాలి. గసగసాలు, పాలు రాత్రి తీసుకోవడం వల్ల డయేరియా తగ్గిపోతుందన్నారు.

# ఎమ్మెల్యే బలరాం అంటే ప్రాణం..
# యువనేత.కరణం వెంకటేష్ అంటే అభిమానం

- మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు అంటే అమితమైన గౌరవం,
- ప్రతి రైతుకి, సంక్షేమపథకాలు,రాయితీలు నూరుశాతం అందజేయడమే లక్ష్యం
- పార్టీని బలోపేతంచేసే దిశగా కావూరి రమణారెడ్డి అడుగులు
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా, అహర్నిశలు శ్రమించే తత్వం



చీరాల(ఒంగోలు)నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: : రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతులకు, వ్యవసాయం లాభసాటిగా ఉండేలా, ఆర్థికంగా వారు స్థిరపడేలా ఆర్బికె చైర్మన్ గా రమణారెడ్డి తన వంతు కృషి చేస్తున్నారు. మండలంలోని ప్రతి రైతుకి, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు, రాయితీలు తదితర వాటిని నూరు శాతం అందజేస్తూ, వ్యవసాయం లాభసాటిదని రైతులు గర్వించేలా, వారిలో ధైర్యాన్ని నింపుతున్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రం అడ్వైజరీ బోర్డు చైర్మన్ గా, కావూరి రమణారెడ్డి చేస్తున్న కృషిని చూసి, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, యువనేత కరణం వెంకటేష్ బాబు లు, ప్రభుత్వం తరపు నుండి అందించే సహాయ సహకారాలు, పూర్తిస్థాయిలో అందేలా తోడ్పాటు అందిస్తున్నారు. ఒకపక్క రైతుల సంక్షేమం కోసం పాటు పడుతూనే, మరోపక్క మండలంలోని ఆయా గ్రామాలలో, క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు, కావూరి రమణారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం.ఎమ్మెల్యే కరణం బలరాం అంటే ప్రాణం, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు అంటే అమితమైన గౌరవం, యువనేత కరణం.వెంకటేష్ అంటే





ఆత్మీయ అభిమానం,అతనే.. రైతు భరోసా కేంద్రం అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ కావూరి రమణారెడ్డి. కావూరి రమణారెడ్డి వంటి, విశ్వాసపాత్రుడైన నాయకుడు దొరకటం,ఎమ్మెల్యే కరణం బలరాం కు మరింత బలం అని చెప్పడంలో సందేహం లేదు. చీరాల మండలపరిధిలోని గ్రామాల్లోనూ,ఇటు పట్టణ పరిధిలోనూ, జరిగే అన్ని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం,కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు,తన వంతు శాయశక్తుల కృషి చేయటం, పార్టీ బలోపేతానికి,రమణారెడ్డి చేస్తున్న కృషికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అంతేగాక ఎమ్మెల్యే కరణం.బలరాం తనయుడు, వైసిపి యువనేత కరణం వెంకటేష్ జన్మదినవేడుకలను సైతం, అత్యంత ఘనంగా నిర్వహించడంతోపాటు, ఎమ్మెల్యే బలరాం జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన ర్యాలీ లను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు అనుచరునిగా, ఆయన వెంటే నడుస్తూ ,డాక్టర్ పాలేటి రామారావు వైసీపీలో చేరగానే, ఆయన వెంటే అడుగులు వేశారు.గతంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఏ విధంగా అయితే కృషి చేశారో, అంతకుమించి మరింత చురుకుగా గ్రామాలలో పర్యటిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి నిజంగా ప్రశంసనీయం.ఒకపక్క పార్టీని బలోపేతం చేయడంతోపాటు, గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి, ఆయా గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు, ఎమ్మెల్యే కరణం బలరాం దృష్టికి, ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల సమస్యలు తీసుకెళ్తున్నారు. ఎమ్మెల్యే కరణం బలరాం దృష్టికి తీసుకు వెళ్ళటం, సమస్యలు నేరుగా ఆయన గుర్తించేలా, రమణారెడ్డి చూపుతున్న శ్రద్ధ, నేటి యువనేతలకు స్ఫూర్తి దాయకం. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు, నిజమైన సైనికునిలా కృషి చేసే సీనియర్ నేత రమణారెడ్డి, భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని, ఆ పార్టీ నాయకులుకార్యకర్తలు, ఆయన అభిమానులు ప్రజలు కోరుకుంటున్నారు. రైతులు అడిగిన సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, తైవాన్ స్ప్రేయర్‌లు మొదలగు వాటిని, రైతులందరికీ అందుబాటులోకి తెచ్చేవిధంగా కృషిచేస్తున్నారు.

## విశేష సేవలందించిన దానం మృతి చాలా బాధాకరం

### చీరాలనియోజకవర్గ టిడిపి ఇంచార్జి యడం బాలాజీ



చీరాల(ఒంగోలు) నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: : దళిత ఉద్యమ నేత, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఐ.ఎ.యస్ గా, విశేష సేవాలందించిన దానం మృతి చాలా బాధాకరం అని చీరాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి యడం బాలాజీ అన్నారు.సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ తండ్రి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బి.దానం పార్థివ దేహాన్ని, చీరాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యడం బాలాజీ సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే బి.యన్.విజయ్ కుమార్ కు,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## అల్లిమాడుగు లో నాటుసారా సామాగ్రి పట్టివేత...



బిట్రగుంట నవంబర్ 13 ప్రజాపాలన ప్రతినిధి: బోగోలు మండలం పల్లి మడుగు గ్రామం ఉత్తర శివారులో ఉన్న జామాయిల్ తోటలో నాటు సారా తయారీ కి కావలసిన సామాగ్రిని బోగోలు మండలం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఏపీ 26 టి ఏ 0374 అనే ఆటోలో నాటు సారాయి, అరు లీటర్లు,పన్నెండు బస్తాల నల్లబెల్లం మొత్తం 576 కేజీలు,రెండు బస్తాల కరకాయ మొత్తం 59 కేజీలు ఎనిమిది కేజీల సల్ఫేట్ స్వాధీన పరుచుకొని కేసు నమోదుచేసి కోర్టులో హాజరు పరుస్తామని బిట్రగుంట ఏఎస్సై సుధాకర్ తెలిపారు.

## క్విజ్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు






## ఆదివారం ఉదయం గం.10 లకు డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం

చీరాల(ఒంగోలు),నవంబరు 13 ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనం నందు,7వ రోజు, క్విజ్ పోటీలు జరిగాయి.75 మంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.క్విజ్ మాస్టర్ గా దోగుపర్తి వెంకట సురేష్ పోటీలు నిర్వహించారు.న్యాయ నిర్ణేతలుగా గాజుల యల్లమంద ప్రసాద్, యం.వి.రామారావు, కోడూరి ఏకాంబరేశ్వరబాబు వ్యవహరించారు.ఆదివారం ఉదయం గం.10 లకు డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం జరుగుతుందని, సాయంత్రం 5 గంటలకు బహుమతులు, సర్టిఫికెట్స్ ఇవ్వబడునని,ముఖ్య అతిధిగా కాబోయే రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ తేళ్ల రాజశేఖరరెడ్డి హాజరవుతారని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, చీరాల ఇంజనీరింగ్ కళాశాలల సీఈఓ వలివేటి మురళీకృష్ణ, పి.నళిని, తడవర్తి విజయలక్ష్మి, తిరుమలశెట్టి లక్ష్మీప్రతాప్,రోటరీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అశోక్ గల్లా "హీరో" రిలీజ్ కి డేట్ ఫిక్స్.!




టాలీవుడ్ లెజెండ్ హీరో సూపర్ స్టార్ కృష్ణ గారి బ్లెస్సింగ్స్ తో వారి ఫ్యామిలీ టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన మరో యంగ్ అండ్ డైనమిక్ హీరో అశోక్ గల్లా. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తో హాట్ అండ్ యంగ్ హీరోయిన్ నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించిన తాజా చిత్రం "హీరో" టైటిల్ నుంచి ఆ మధ్య వచ్చిన టీజర్ వీడియోతో మంచి బజ్ ను సంతరించుకున్న ఈ చిత్రం ఇప్పుడు రిలీజ్ డేట్ ని తెచ్చుకుంది. వచ్చే ఏడాది జనవరి 26న ఈ చిత్రాన్ని మేకర్స్ రిలీజ్ చెయ్యడానికి ఇప్పుడు ఫిక్స్ చేసారు. మరి అశోక్ కి టాలీవుడ్ నుంచి ఎలాంటి వెల్కమ్ దొరుకుంతుందో తెలియాలి అంటే అప్పుడు వరకు ఆగక తప్పదు. ఇక అలాగే ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతం అందించాడు. మున్ముందు ఈ సినిమా పై మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ రానున్నాయి.

# టాక్..కన్ఫ్యూజన్ లో "భీమ్లా నాయక్"..?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు మన టాలీవుడ్ హల్క్ రానా దగ్గుబాటి మరో ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ మాస్ యాక్షన్ చిత్రం "భీమ్లా నాయక్". దర్శకుడు సాగర్ కె చంద్ర తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇపుడు ముగింపు దశకు చేరుకోగా సినిమా విడుదల కి సంబంధించి ఇంకా సరైన క్లారిటీ రావాల్సి ఉంది.అయితే ఆల్రెడీ ఈ సినిమా జనవరి రేస్ నుంచి తప్పుకొని ఫిబ్రవరిలో రిలీజ్ అవ్వవచ్చని గాసిప్స్ వినిపిస్తుండగా నిజానికి మాత్రం ఇంకా మేకర్స్ కొత్త రిలీజ్ డేట్ పట్ల ఇంకా కాస్త కన్ఫ్యూజన్ లోనే ఉన్నారని టాక్. దీనితో ఈ చిత్రం రిలీజ్ డేట్ పై ఇప్పుడు మరింత ఆసక్తి నెలకొంది.ఇక ఈ చిత్రంలో నిత్య మీనన్, సంయుక్త మీనన్ లు హీరోయిన్స్ గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## రెండు భాషల్లో స్ట్రీమింగ్ కి వచ్చేసిన "మహా సముద్రం".!




ఈ ఏడాది దసరా కానుకగా రిలీజ్ అయ్యిన పలు ఇంట్రెస్టింగ్ చిత్రాల్లో భారీ అంచనాలతో రిలీజ్ అయ్యిన చిత్రం "మహా సముద్రం" కూడా ఒకటి. శర్వానంద్ మరియు సిద్ధార్థ్ 'ఆర్ ఎక్స్ 100' దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఇంటెన్స్ డ్రామా ఇది. రిలీజ్ కి ముందు చాలా బజ్ ని క్రియేట్ చేసిన ఈ చిత్రం రిలీజ్ అయ్యాక ఆ అంచనాలను అందుకోలేకపోయింది. దీనితో ఈ ఏడాది ఫ్లాప్ చిత్రాల జాబితాలోకే ఇది చేరిపోవాల్సి వచ్చింది. పైగా ఈ సినిమాతో టాలీవుడ్ లోకి మళ్ళీ రీఎంట్రీ పై సిద్ధార్థ్ కూడా చాలా అంచనాలు పెట్టుకున్నాడు. కానీ ఫైనల్ గా దెబ్బ తినక తప్పలేదు. మరి ఎట్టకేలకు ఈ సినిమా దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులోకి వచ్చేసినట్టు తెలుస్తుంది. ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ లో కూడా ఈ చిత్రం ఇప్పుడు నెట్ ఫ్లిక్స్ లో అందుబాటిలోకి వచ్చింది. ఒకవేళ ఈ చిత్రాన్ని ఎవరైనా మిస్సయితే ఇప్పుడు చూడొచ్చు.

# బాలయ్య సినిమాతో శ్రుతి హాసన్ కి హ్యాట్రిక్ హిట్ పడేనా?



టాలీవుడ్ లో మాస్ యాక్షన్ సినిమాలు ఎవరు బాగా తీయగలరంటే నిన్నమొన్నటి వరకూ వినాయక్ .. బోయపాటి పేర్లు మాత్రమే వినిపించాయి. 'క్రాక్' సినిమా తరువాత ఆ జాబితాలోకి గోపీచంద్ మలినేని కూడా చేరిపోయాడు. ఒక మాస్ యాక్షన్ సినిమాకి కావలసిన లక్షణాలు 'క్రాక్'లో పుష్కలంగా కనిపిస్తాయి. అందువల్లనే ఆ సినిమా మాస్ ఆడియన్స్ కి అంతగా దగ్గరైంది. బాక్సాఫీస్ తో కలిసి భారీ వసూళ్లను షేర్ చేసుకుంది. గోపీచంద్ మలినేని ట్రీట్మెంట్ తన బాడీ లాంగ్వేజ్ కి దగ్గరగా ఉండటంతో బాలకృష్ణ పిలిచిమరీ ఛాన్స్ ఇచ్చారు. అప్పటి నుంచి ఆయన కథపైనే గోపీచంద్ మలినేని కసరత్తు చేస్తూ వచ్చాడు.ఈ సినిమాలో బాలకృష్ణ సరసన నాయికగా శ్రుతి హాసన్ చేయనుందనే వార్తలు ఒక పక్కన .. ఆమె ఒప్పుకోలేదనే టాక్ మరో పక్కన షికారు చేస్తూ వచ్చాయి. మొత్తానికి రీసెంట్ గానే తాను ఈ సినిమా చేస్తున్నట్టుగా శ్రుతి హాసన్ ఒక ట్వీట్ చేసింది. ఈ రోజున ఈ సినిమా పూజా కార్యక్రమాలను జరుపుకుంది. వినాయక్ క్లాప్ తో ఈ సినిమా షూటింగు లాంఛనంగా మొదలైంది. ఈ కార్యక్రమంలో శ్రుతి హాసన్ కూడా పాల్గొంది. గోపీచంద్ మలినేనితో ఆమె చేస్తున్న మూడో సినిమా ఇది. ఇంతకుముందు ఆమె 'బలుపు' .. 'క్రాక్' సినిమాలను చేసింది. ఈ రెండు సినిమాలు కూడా మాస్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉన్నవే.రవితేజకి .. గోపీచంద్ మలినేనికి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఎందుకంటే గోపీచంద్ మలినేని కెరియర్ మొదలైందే రవితేజ 'డాన్ శీను' సినిమాతోనే. గోపీచంద్ మలినేని ఇంతవరకూ చేసినవి అరడజను సినిమాలైతే వాటిలో మూడు సినిమాలు రవితేజతో చేసినవే. 'బలుపు' సినిమా కోసం మొదటిసారిగా రవితేజ జోడీగా ఆయన ' శ్రుతి హాసన్ ను తీసుకున్నాడు. 2013లో వచ్చిన ఆ సినిమా మాస్ ఆడియన్స్ నుంచి మంచి మార్కులు కొట్టేసింది. మంచి వసూళ్లను రాబట్టింది. ఆ తరువాత చేసింది ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన 'క్రాక్'. తెలుగులో ఒక మంచి హిట్ తో రీ ఎంట్రీ ఇవ్వాలనుకుంటున్న శ్రుతికి ఈ సినిమా ప్లస్ అయింది.అందువల్లనే ఆమె గోపీచంద్ మలినేని మాట కాదనలేక డేట్లు సర్దుబాటు చేసిందని అంటున్నారు. ఇటు గోపీచంద్ మలినేనికి .. అటు శ్రుతి హాసన్ కి ఇద్దరికీ కూడా బాలకృష్ణతో ఇదే మొదటి సినిమా. అయితే ఇక్కడున్న ప్రత్యేకత ఏమిటంటే బోయపాటితో మూడో సినిమాను బాలకృష్ణ పూర్తిచేసుకుని వస్తే శ్రుతి హాసన్ .. గోపీచంద్ మలినేనితో తన మూడో సినిమా చేస్తోంది. ఈ సినిమాతో హ్యాట్రిక్ హిట్ పడుతుందనే నమ్మకంతో ఆమె ఉంది. ఇక బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ కీ .. ఆయన సినిమా నుంచి అభిమానులు ఆశించే అంశాలతో గోపీచంద్ మలినేని ఈ కథను రెడీ చేసుకున్నాడు. అందువలన ఆయన కూడా ఈ సినిమాతో తప్పకుండా హైటి కొడతాననే బలమైన నమ్మకంతోనే ఉన్నాడు. చూడాలి మరి ఏం జరుగుతుందో!

## ఏజ్ లెస్ బ్రహ్మీని ఏజ్ బార్ అన్నదెవరు?



బ్రహ్మానందం పనైపోయింది అంటూ ప్రచారం చేసింది ఒక టీవీ చానల్. తనపై సదరు చానెల్ ప్రదర్శించిన గ్రడ్జ పై బ్రహ్మీ కూడా ధీటుగానే స్పందించారు. నిజానికి బ్రహ్మానందం యాటిట్యూడ్ చూసి అవకాశాలు రావడం లేదని సదరు చానల్ ప్రచారం చేసినా కానీ .. బ్రహ్మీ మాత్రం తనను ఎవరూ నిర్దేశించాల్సిన అవసరం లేదని అన్నారు. తనకు నచ్చని పాత్రలు రావడం వల్లనే నటించడం లేదని కూడా ఇంతకుముందు ఓ ఇంటర్వ్యూలో తుపాకీకి వెల్లడించారు. ప్రతిసారీ చేసేసినవే తన వద్దకు తీసుకొస్తున్న దర్శకులకు నో చెబుతున్నానని ఏదైనా కొత్తదనం తనవైపు వస్తేనే చేస్తున్నానని కూడా ఆయన వినమ్రంగా తెలిపారు.సుమారు వెయ్యి పైగా చిత్రాల్లో నటించి గిన్నిస్ రికార్డ్ స్థాయిని చేరుకున్న తనకు ఏదో ఒకటి చేయాల్సిన అవసరం లేదని కూడా అన్నారు. అందుకే హాస్య బ్రహ్మీ చాలా సెలెక్టివ్ గా మారారు. ఇప్పుడు విరామ సమయాన్ని తనకు ఇష్టమైన విధానంలోనే ఎక్కువ సమయం గడుపుతున్నాడు. డ్రాయింగ్ తనకు ఇష్టం. అందుకే ఎక్కువ సమయం చిత్రలేఖనంతోనే గడుపుతున్నాడు. తాజాగా బ్రహ్మీకి సంబంధించిన ఓ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇందులో అతడు తల నెరిసి కనిపించారు. ముఖంలో వృద్ధాప్య ఛాయలు కనిపిస్తున్నాయంటూ కథనాలు వైరల్ అవుతున్నాయి.నిజానికి హాస్యానికి కానీ హాస్య బ్రహ్మీకి కానీ అసలు వృద్ధాప్యం అన్నదే లేదు. నటుడిగా ఉన్నత శిఖరాలకు చేరిన బ్రహ్మీకి దేనిలోనూ కొదవేమీ లేదు. వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవ ప్రక్రియలో ఒక భాగమైనప్పటికీ దానిని చాలా కాలం వాయిదా వేసిన ఘనుడిగానూ బ్రహ్మీని చూడాల్సి ఉంటుంది.తనదైన నటన కామెడీ టైమింగ్ ఆహార్యంతో కోట్లాది మంది ప్రజల్ని అలరించిన గొప్ప హాస్య నటుడు అతడు. చిరస్థాయిగా అందరి గుండెల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారు. కొన్ని దశాబ్దాల కెరీర్ లో బ్రహ్మీ విభిన్నమైన కామెడీ పాత్రలు చేస్తూ ఐకాన్ గా నిలిచారు. ఇప్పటికీ నటిస్తూనే ఉన్నారు. లైఫ్ లో ఎలాంటి స్ట్రగుల్ అన్నదే లేకుండా ఇలా ఇంతవరకూ సాఫీగా సాగించడం ఈ రంగుల ప్రపంచంలో తనకు మాత్రమే సాధ్యమైందని చెప్పాలి.

## లైగర్ కోసం వెయిట్ చేస్తోన్న మాలీవుడ్ స్టార్!



ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన పుష్పక విమానం ప్రమోషన్ కోసం విజయ్ దేవరకొండ ఎలాంటి స్ట్రాటజీతో ముందుకెళ్లారో తెలిసిందే. తమ్ముడి కెరీర్ కోసం...నిర్మాతగా కూడా వ్యవహరించడంతో విజయ్ సినిమా కోసం చాలా శ్రమించారు. రిలీజ్ కు ముందు బిగ్ స్టార్స్ తో ప్రమోట్ చేయించడం...వాళ్ల పీడ్ బ్యాక్ తీసుకోవడం వంటివి సినిమాకు మంచి పబ్లిసిటీని తీసుకొచ్చాయి. తాజాగా పుష్పక విమానాం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. సరిగ్గా రిలీజ్ కి ముందు విజయ్ తో సన్నిహితంగామెలిగే టాలీవుడ్ సెలబ్రిటీలంతా విషెస్ తెలిపారు.కాగా మలయాళం స్టార్ హీరో దుల్కార్ సల్మాన్ కూడా ట్విటర్ వేదికగా విషెస్ చెప్పారు. అయితే ఈ ట్వీట్ విజయ్ ఆలస్యంగా స్పందించారు. రిలీజ్ తర్వాత విజయ్ లైగర్ కోసం లాస్ ఏంజిల్స్ కి వెళ్లాడు. జర్నీ అనంతరం రౌడీబోయ్ దుల్కార్ ట్వీట్ కి రిప్లై ఇచ్చాడు. నువ్వు నా సోదరుడి లాంటి వాడివి. ప్రయాణంలో ఉండటంతో ట్వీట్ చూడలేకపోయాను. నా టీమ్ ని వదిలి వచ్చాను అనే కలలో నుంచి బయటకు ఇప్పుడే వచ్చాను. నీ ట్వీట్ చాలా ఉత్సాహాన్ని ఇచ్చింది అని అన్నారు. అలాగే అదే రోజున దుల్కార్ సల్మాన్ నించిన కురుప్ కూడా రిలీజ్ అయింది. ఈ సినమా కూడా పెద్ద సక్సెస్ అవ్వాలని విజయ్ ఆకాంక్షించారు. దీంతో దుల్కార్ కూడా విజయ్ ట్వీట్ కి రిప్లై ఇచ్చారు. ఒకరి కోసం ఒకరు ఇలా సపోర్ట్ చేసుకోవడం సంతోషంగా ఉంది. లాస్ ఏంజిల్స్ షూటింగ్ ఎంజాయ్ చేయ్. లైగర్ కోసం వెయిట్ చేస్తున్నాను అని పోస్ట్ చేసారు. విజయ్– దుల్కార్ మధ్య జరిగిన ఆసక్తికర సంభాషణ అందర్నీ ఆకట్టుకుంటోంది. నేటి తరం హీరోలు ఒకరికొకరు సహకరించుకోవడం ఇప్పుడు ఓ ట్రెండ్ లా కొనసాగుతోంది. పాత తరం హీరోల్లో ఇలాంటి వాతావరణం కనిపించేది కాదు. రిలీజ్ కోసం పోటాపోటీగా నిలబడే వారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు ఎక్కడా కనిపించలేదు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com